
తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :27 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం జులై 22, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



### భారీ వర్షాల నేపథ్యంలో
## అప్రమత్తంగా
# ఉండండి

- ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి
- అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి
- యూరియా కొరత లేకున్నా కొందరు అసత్య ప్రచారాలు
- 25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,21(తెలుగు - వెలుగు):** భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు-చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నామని మిగతాది 2లో...

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదే
- మీడియాతో మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట,21(తెలుగు - వెలుగు):** స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరగినా బిఆర్ఎస్‌దే విజయమని అన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకి దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో



ఎమ్మెల్సీ యాదవరెడ్డి. మిగతాది 2లో...

## ఆదివాసీల ఆందోళనతో
# దిగొచ్చిన ప్రభుత్వం

- జివో 49ని నిలిపివేస్తూ సిఎం రేవంత్ నిర్ణయం
- సిఎంను కలిసిన మంత్రి సీతక్క తదితరులు



2లో


## ఉగ్రవాదం,నక్సలిజం నుంచి
# విముక్తి





- విజయోత్సవ వేళ పార్లమెంట్ సమావేశాలు
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్ ఉగ్రమూకల ధ్వంసం
- మైన సైనిక శక్తిని ప్రపంచం గుర్తించింది
- అంతరిక్షంలో త్రివరణ పతాకం ఎగరేసిన శుభాంశు శుక్లా
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, 21(తెలుగు - వెలుగు):** స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు. దేశ భద్రతా దళాలు ఉత్సాహంతో విజయం వైపు పయనిస్తున్నాయని, వందలాది జిల్లాలు నక్సలిజం ప్రభావం నుంచి విముక్తి పొందాయని ఆయన తెలిపారు. గతంలో రెడ్ మిగతా2లో...



2లో

## ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా..!

## ఆపరేషన్ సిందూర్‌పై
# చర్చించాలి



- ట్రంప్ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలి
- రాజ్యసభలో విపక్షనేత ఖర్గే డిమాండ్

**న్యూఢిల్లీ,21(తెలుగు - వెలుగు):** వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. ఉభయ సభల కార్యకలాపాలు ప్రా రంభ మయ్యాయి. ఈ క్రమంలో మిగతా2లో...

## లోక్‌సభలో గొంతు నొక్కారు




- మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు
- ఏక పక్షంగా సమావేశాలు తీరు
- విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ

**న్యూఢిల్లీ,21(తెలుగు - వెలుగు):** లోక్ సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న తనకు లోక్‌సభ సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికార పక్షం సభ్యులు మిగతా2లో...

## కేరళ మాజీ సిఎం
# కన్నుమూత..

- విషాదంలో అభిమానులు



2లో

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

- సాధ్యం కాదని తెలిసీ బిసీ ఓట్ల రాజకీయం
- రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు
- ఢిల్లీలో మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

**న్యూఢిల్లీ, 21(తెలుగు - వెలుగు):** బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు- బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా2లో...





## సమాచార కమిషనర్లలో బిసిలు, ఎస్టీలు ఏరీ: కవిత

**హైదరాబాద్,21(తెలుగు - వెలుగు):** ఇటీవల కాలంలో తెలంగాణ జాగృతి తరపున ఎమ్మెల్సీ కవిత కీలక పోరాటాలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. మిగతా2లో...

# ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం

- జివో 49ని నిలిపివేస్తూ సిఎం రేవంత్ నిర్ణయం
- సిఎంను కలసిన మంత్రి సీతక్క తదితరులు



**హైదరాబాద్,21(తెలుగు - వెలుగు):** ఆదిలాబాద్ జిల్లాలో కుమురం భీం కన్జర్వేషన్ కారిడార్ కోసం ఇచ్చిన జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఆదివాసీల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో 49 నిలిపివేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తడోబా -టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్‌లను కలుపుతూ మధ్యలో ఉన్న ప్రాంతంలో కుమురంభీం కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు- చేస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49 విడుదల చేసింది. ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లలో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, జీవో 49ను రద్దు చేయాలని ఆదివాసీ ప్రజలతో పాటు- మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు కోరారు. మంత్రి సీతక్క, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వివిధ అంశాలు చర్చించి.. జీవో 49 అమలును నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జీవో 49ను నిలిపివేస్తూ ప్రభుత్వం సోమవారం మెమో జారీ చేసింది. మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు, నేతలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలావుంటే జీవోకు నిరసనగా జిల్లా బంద్‌ను కూడా నిర్వహించారు. పెద్ద ఎత్తున నిరసనలు రావడంతో సిఎం కూడా సానుకూలంగా స్పందించారు.


# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు. రేవంత్ ప్రభుత్వం అన్నదా తలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండి పడ్డారు. కాంగ్రెస్ అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మల్లన్న సాగర్‌లోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో మోటార్లు కాలకపోయేవని.. ఇప్పుడు మోటార్ వెండింగ్ దుకాణాలకు గిరాకీ పెరిగిందని విమర్శి ంచారు. ఆనాడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో పది ఎకరాలు భూమి కొనవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్ పాలనలో తెలంగాణలో రెండు ఎకరాలు అమ్మితే ఆంధ్రాలో ఒక ఎకరం కొనే పరిస్థితి వచ్చిందని మాజీమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాలనకు, కాంగ్రెస్ పాలనకు ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని, స్థానిక ఎన్నికల్లో గట్టి బుద్ది చెప్పబోతున్నారని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు.


# కేరళ మాజీ సిఎం కన్నుమూత..

- విషాదంలో అభిమానులు



**తిరువనంతపురం,21(తెలుగు - వెలుగు):** కేరళ రాజకీయాల్లో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ కమ్యూనిస్ట్ నేత, మాజీ సిఎం వెలిక్కకట్టు శంకరన్ అచ్యుతానందన్ కన్నుమూశారు. 101 ఏళ్ల అచ్యుతానందన్ వయస్సు భారంతో అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరారు. సోమవారం ఆయన చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. 1923లో జన్మించిన అచ్యుతానందన్, సిపిఐఎం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. 1940లో ఆయన కమ్యూనిస్టు పార్టీలో చేరారు. 1964లో సిపిఎం నుంచి బయటకు వచ్చారు. ఆ తర్వాత సిపిఐ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. 1985లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమితులయ్యారు. 2006 నుంచి 2011 వరకూ కేరళ ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. 2016 నుంచి ఆరోగ్య సమస్యలతో ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. రాజకీయాల్లో ఉంటూనే ఆయన పలు ఉద్యమాలు కూడా చేశారు. పున్నప్ర-వయలార్ ఉద్యమం, మునార్ భూసేకరణ, లాటరీ మాఫియాపై పోరాటం, ఫిల్మ్ పైరసీపై ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారు. ఈ ఉద్యమాల కారణంగా 5 సంవత్సరాల పాటు జైలు శిక్ష, 4.5 సంవత్సరాల పాటు అజ్ఞాతంలో ఉన్నారు. అచ్యుతానందన్ మరణంతో రాష్ట్రం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయిందని రాష్ట్ర రాజకీయ ప్రముఖులు అన్నారు. ఆయన మృతికి రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా..!



**న్యూఢిల్లీ:21(తెలుగు - వెలుగు):** దేశ రాజకీయాల్లో సంచలనాత్మక ఘటన చోటుచేసుకుంది. భారత ఉప రాష్ట్రపతి మరియు రాజ్యసభ చైర్‌పర్సన్ జగదీప్ ధన్‌ఖడ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఉప రాష్ట్రపతి పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సోమవారం తన రాజీనామా లేఖను పంపించారు. అనారోగ్య కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. తనకు ఉప రాష్ట్రపతిగా అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు. జగదీప్ ధన్‌ఖడ్ 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అంతకుముందు 1990-91లో కేంద్రమంత్రిగా, 2019 నుంచి 2022 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా సేవలందించారు. కిసాన్ పుత్రుడిగా దేశ రాజకీయాల్లో గుర్తింపు పొందిన ఆయన, జనతాదళ్ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. గతంలో శాసనసభ, లోక్‌సభ సభ్యుడిగానూ పనిచేశారు.

# సమాచార కమిషనర్లలో బిసిలు, ఎస్టీలు ఏరీ: కవిత

(మొదటి పేజీ తరువాయి)

అధికార కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు- సొంతపార్టీ బీఆర్ఎస్ తీరుగా బహిరంగంగా ఎండగడుతున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా సమాచార హక్కు చట్టం కమిషన్‌లో కమిషనర్ల నియాకంలో ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ విమర్శల బాణం ఎక్కుపెట్టారు. సమాచార హక్కు చట్టం కమిషన్‌లో బీసీలు, ఎస్టీలకు చోటు- ఇవ్వరా అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు- కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశు వులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రతీరోజు జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావును ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిగ అభిప్రాయపడ్డారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్టాక్ డిటైల్స్ ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు- కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండంటూ అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు- చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా సీఎం రేవత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని.. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ.. ఆందోళన అవసరం లేదని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం,నక్సలిజం నుంచి విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

కారిడార్‌గా పిలిచే ప్రాంతాలు ఇప్పుడు గ్రీన్ జోన్‌లుగా మారుతున్నాయని, ఇది దేశ ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని ఆయన అన్నారు. బాంబులు, తుపాకుల ముందు భారత రాజ్యాంగం విజయం సాధిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సమావేశం దేశానికి గర్వకారణమైన విజయోత్సవంగా ఆయన అభివర్ణించారు. మోదీ తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల గురించి మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనిక శక్తి గురించి మాట్లాడుతూ, దేశం సైనిక రంగంలో గొప్ప పురోగతి సాధిస్తోందని తెలిపారు. సైనిక రంగంలో పరిశోధన, తయారీ, మేక్ ఇన్ ఇండియా ఆయుధాల ఉత్పత్తి బలపడుతోందన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం 100 శాతం లక్ష్యాలను సాధించిందని, కేవలం 22 నిమిషాల్లోనే శత్రువుల ఇళ్లలోకి వెళ్లి వారి స్థావరాలను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి మోదీ మాట్లాడారు. ఈ రంగంలో దేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, అంతరిక్ష రంగంలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత త్రివర్ణ పతాకం ఎగిరిన సందర్భాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్షణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, పార్లమెంట్ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకే సమయంలో ఈ విజయాన్ని కొనియాడాయని మోదీ అన్నారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో వాతావరణం చాలా బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. ఈ ఏడాది వర్షాకాలం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, నీటి నిల్వలు గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు- పెరిగాయని తెలిపారు. ఇది రైతుల ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటు-ందని ఆయన చెప్పారు. అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, ఇది రైతులకు లాభదాయకమని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధార పడ్డాయని తెలిపారు. ఈసారి పడిన వర్షాలు వ్యవసాయానికి ఊతమిస్తాయి. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంతరిక్షంలో కొత్త చరిత్ర సృష్టించామని.. ఐఎస్ఎస్ లో మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలకు గర్వకారణం అని అన్నారు. భారత సైనిక పాటవాలను ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయి. పహల్గాం ఊచకోతను చూసి ప్రపంచ దేశాలు నివ్వెరపోయాయని, పాక్ నిజస్వరూపాన్ని ఎంపీల బృందం ప్రపంచ దేశాలకు వివరించిందన్నారు. పార్టీలకు అతీతంగా పలు పార్టీలు, పలు రాష్ట్రాల ప్రతినిధులు దేశహితం కోసం పని చేశారు.. వివిధ దేశాల్లో పర్యటించి పాక్ ఉగ్రవాదంపై ఎంపీలు ప్రచారం చేసారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ది మూడో స్థానమని అన్నారు. 25 కోట్ల మందిని దారిద్య రేఖ నుంచి బయటకు తీసుకొచ్చామని మోడీ వ్యాఖ్యానించారు.

# ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఇటీవలి భారత్-పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ఒప్పందం వాదనలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ దాడి గురించి మాట్లాడుతూ, ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి జరిగి నెలలు గడిచినా, ఆ ఉగ్రవాదులను ఇప్పటి వరకు పట్టుకోలేదు, వారి గురించి సమాచారం కూడా లేదన్నారు. మా పార్టీ మాత్రమే కాదు, అన్ని పార్టీలు దేశాన్ని బలోపేతం చేయడానికి, సైన్యానికి ధైర్యం నింపడానికి మద్దతు ఇస్తున్నట్లు- తెలిపారు. కానీ, ఇప్పుడు అసలు పెహల్గామ్ దాడి జరిగిన దాని గురించి స్పష్టమైన సమాచారం కావాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఇంటెలిజెన్స్ విషయంలో లోపం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రభుత్వం ప్రపంచానికి, భారత ప్రజలకు చెప్పింది. కానీ, ఆ తర్వాత ఏమైంది, ఏం జరిగిందో సమాచారం ఇవ్వాలని ఖర్గే కోరారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని 24 సార్లు పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. ట్రంప్ ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నారు శాంతి ఒప్పందం జరిగిందా ఒకవేళ జరిగితే, దాని వివరాలు ఏంటి ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. దేశ ప్రజలకు, పార్లమెంటుకు సమాచారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని ఖర్గే గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం ఈ ప్రశ్నలకు ఎలా సమాధానం ఇస్తుంది, ఏంటనేది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# లోక్‌సభలో గొంతు నొక్కారు

(మొదటి పేజీ తరువాయి)

ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రక్షణ మంత్రి, ప్రభుత్వం లోని ఇతర మంత్రులకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి.. తనకు మాత్రం అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా లోక్‌సభలో మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ.. వారు ఈ విధంగా చేయడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్‌సభలో చర్చలు మొదలవగానే ప్రధాని మోదీ అక్కడినుంచి వెళ్లిపోయా రన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విషయాల్లో తమకు అనుకూలంగా ఉండే కొత్త విధానాలను సృష్టించుకుంటోందని దుయ్యబట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభ మయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయిన అనంతరం ఆపరేషన్ సిందూర్'తో పాటు- పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభలో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష ఎంపీలు నిరసనను విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. దీంతో రెండుసార్లు లోక్ సభ వాయిదా పడింది. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. లోక్ సభలో విపక్షాలకు కూడా మాట్లాడ టానికి అవకాశం ఉండాలి అని డిమాండ్ చేశారు. సభలో నేను రెండు విషయాలు చెప్పాలనుకున్నాను.. రక్షణ మంత్రి, ఇతరులు మాట్లాడతారు.. కానీ, విపక్ష నేతగా నాకు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. మరోవైపు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు సిద్ధమా అని సవాల్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పై చర్చకు సిద్ధంగా ఉంటే, సభలో మాట్లాడటానికి మాకెందుకు అవకాశం ఇవ్వలేదు అని ప్రశ్నించింది. విపక్ష నేతగా రాహుల్‌కు అవకాశం ఇచ్చి ఉండాల్సింది అని పేర్కొన్నారు. చర్చ జరపడానికి సిద్ధంగా ఉంటే విపక్షాల గొంతు ఎందుకు నొక్కుతున్నారని ప్రియాంక గాంధీ అడిగారు.

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

(మొదటి పేజీ తరువాయి)

రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా? ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదని రామచంద్రరావు ప్రశ్నించారు. పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. 46 సార్లు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదన్నారు. కానీ ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అడిగితే అప్పుడు రేవంత్ రెడ్డికి సమయం ఇచ్చారని, మీ పార్టీ ముఖ్యమంత్రికి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు చెప్పాలన్నారు రామచందర్ రావు. మతపరమైన రిజర్వేషన్లను మేము వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం కేంద్రం బాధ్యత అని అని అంటున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ తీసుకువచ్చారన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే అంశాలు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, 2006లో అయ్యర్ కోహ్లీ కేసులో .. సుప్రీంకోర్టు మరోసారి కేశవనంద భారతి కేసు తీర్పు ను దగ్గర మరోసారి పునరుద్ఘాటించిం దన్నారు. తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపర మైన చిక్కులు తెలిసి ...బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎన్నికలు జరగకుండా ఉండేందుకు జరిగే ఎత్తుగడే ఈ మోసమని ఆయన ఆరోపించారు. తమిళనాడు తీర్పు నేపథ్యంలో ...తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే పరిస్థితి లేదని, పార్టీ క్రమశిక్షణ దాటితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు రామచందర్‌రావు. నాయకులందరూ పార్టీ విధానాలకు లోబడే పని చేయాలని, ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రాజగోపాల్ రెడ్డి మధ్య సమస్యలు.. బీఆర్ఎస్ లో కవితకు పార్టీకి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ప్రతి పార్టీలోనూ గొడవలు ఉన్నాయి వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు.

# సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే “సత్తి”



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** రాజమహేంద్రవరం ఆంధ్ర పేపర్ మిల్లు కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాజానగరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యోజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా కార్మికులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా కార్మికులకు మద్దతుగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను అనపర్తి మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, పార్టీ అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), ఇంకా పలువురు ప్రముఖులు,నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నల్లమిల్లికి కృతజ్ఞతలు - సత్కరించిన ఎమ్మెల్యే





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** తూ.గో. జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షునిగా మల్లిడి సురేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి గా అనపర్తి మండలం కుతుకులూరు సర్పంచ్ గొల్లు హేమతులసి నియమితులైన సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సోమవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని కలిసిన పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లు హేమతులసి, ఉపాధ్యక్షులు మల్లిడి సురేంద్ర రెడ్డిని ఎమ్మెల్యే నల్లమిల్లి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబలను పరామర్శించిన ముత్యాలసునీల్ రెడ్డి




**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏ ర్గట్ల మండలం)...**ఏర్గట్ల మండల కేంద్రం ఏర్గట్ల లో ఇటీవల హార్ట్ ఏటాక్ తో మరణించిన ఏర్గట్ల సొసైటీ మాజీ ఛైర్మెన్ బద్దం లింగారెడ్డి కుటుంబ సభ్యులను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి పరామర్శించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు దండేవోయిన సాయన్న, శ్రీనివాస్ ల తండ్రి ఏల్లన్న అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్లా శివకుమార్, జిల్లా డెలిగేట్ గడ్డం జీవన్ రెడ్డి, పార్టీ నాయకులు బద్దం లింగారెడ్డి, పార్టీ టౌన్ అధ్యక్షుడు రేండ్ల రాజారెడ్డి, బొర్రన్న, ముస్కు మోహన్ రెడ్డి, తదితరులు, ఆయన వెంట ఉన్నారు.



# పారిశుద్ధ్య పనులు పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి సోమవారం పైన గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా పారిశుధ్య నిర్వహణలో మెరుగుదల కోసం పలు సూచనలు చేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా ఉదయం 6 గంటలకే ఏదో గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులు, ఇతర కార్యక్రమాలపై డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం విశేషం. “పైన” పర్యటనలో తడి పొడి చెత్త పై క్లాప్ మిత్రాలకు కొన్ని సూచనలు చేశారు. అదే విధంగా ఆ పక్కనే గల వీరభద్ర స్వామి ఆలయంలో తరుగుతున్న కూరగాయల వేస్ట్ సేకరించి చెత్త నుండి సంపద కేంద్రానికి తరలించే విధంగా డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి చర్యలు చేపట్టారు. ప్రతి గ్రామంలో డ్రైనేజీలో చెత్తా చెదారం వేయకుండా శుభ్రంగా ఉంచితే దోమలు పెరగకపోవడంతో పాటు వ్యాధులు సోకకుండా ఉంటాయని డిప్యూటీ ఎంపీడీవో ప్రజలకు వివరించారు. అదే విధంగా నీళ్ళ ట్యాంకులు పరిసర ప్రాంతాల్లో డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ క్లీన్ చేయించడం జరిగింది.

# జాగో.. జాగోరే జాగో..!

- పుట్టిన ఊరికి పుట్టెడు సేవలు..
- తాజాగా స్వగ్రామానికి సోలార్ వెలుగులు..
- వెలిగిపోతున్న శ్రీరంగాపూర్, సోమవారం పాడు
- సొంత ఖర్చుతో ముందడుగు వేసిన కాంగ్రెస్ నేత సయ్యద్ సాధిక్..







జాగో జాగోరే జాగో.. అంటూ పల్లెను మేలుకొలుపుతూ.. తనకున్న దానిలో ఎంతో కొంత పుట్టిన పల్లె కోసం ఖర్చు పెడుతూ ముందుకు సాగుతున్న ఈ నేత ఈసారి పల్లెకు కొత్త వెలుగులు తెచ్చాడు.. సోలార్ వెలుగులతో పల్లె సీమను కళకళలాడించాడు.. కాంగ్రెస్ సీనియర్ నేత సయ్యద్ సాధిక్ ఆదర్శం ఇది. తన సేవా కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతానికి సేవలు చేస్తున్న ఈ సీనియర్ కాంగ్రెస్ నేత తాను పుట్టి పెరిగిన గ్రామాలైన శ్రీరంగాపూర్, సోమవారం పాడు గ్రామాలకు సోలార్ వెలుగులు తీసుకువచ్చాడు. గ్రామాల్లో ఉన్న ప్రార్థనా మందిరాలతోపాటు, ప్రతి వీధిలోను విద్యుత్ బల్బులను ఏర్పాటు చేశారు. గతంలో విద్యుత్ సదుపాయం ఉన్నప్పటికీ అవి తరచూ పాడైపోవడం, గ్రామం అంధకారంలో ఉండడం చూడలేక ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం రెండు గ్రామాలు కూడా విద్యుత్ వెలుగులతో కళకళలాడుతుండడం విశేషం. సయ్యద్ సాధిక్ చేపట్టిన ఈ కార్యక్రమం ఆయా గ్రామాల ప్రజల ప్రశంసలు అందుకుంటుంది. ప్రతి ఒక్కరూ ఆయనకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. **సేవలు అవసరం: సయ్యద్ సాధిక్** గ్రామీణ ప్రాంతాలు నిత్యం సమస్యల్లో కొట్టుమిట్టాడుతుంటాయని, ప్రతి పనికి ప్రభుత్వం మీద ఆధారపడకుండా ఉన్నవారు ఎంతోకొంత సేవల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సయ్యద్ సాధిక్ అంటున్నారు. గతంలో కూడా తాను గ్రామీణ సమస్యలపై దృష్టి పెట్టానని, భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పల్లె సీమలు దేశానికి పట్టుకొమ్మలని గుర్తించి ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల దిశగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలలో ఎంతో సంతృప్తి ఉంటుందని, అది గుర్తించి యువత ముందడుగు వేయాలని పేర్కొన్నారు. ఈ సేవలు తన పేరు కోసం చేయడం లేదని, గ్రామానికి ఎంతో కొంత మేలు చేయగలిగాననే సంతృప్తి కోసం చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు..

# సమాజానికి ఉపయోగపడదాం

- సేవా సంకల్ప్ 14వ వార్షికోత్సవ ఇన్స్టలేషన్




లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ 14వ వార్షికోత్సవ ఇన్స్టలేషన్ ప్రోగ్రాంను స్థానిక కేకేఆర్ కన్వెన్షన్ హాల్ షాద్ నగర్ లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షునిగా లయన్ రవి కుమార్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ లయన్ రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను చేపట్టారు. అదేవిదంగా క్లబ్ సెక్రటరీగా లయన్ విజేందర్ రెడ్డి, ట్రెజరర్ గా లయన్ శ్రీ రామ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా లయన్ లింగారెడ్డి మరియు ఇతర లయన్ సభ్యులందరు కూడ ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిదంగా నూతన సభ్యులను వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ శశికాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ నూతన కార్యవర్గం సమాజానికి ఉపయోగ పడే ఎన్నో కార్యక్రమాలు చెయ్యాలి అని ఆశీర్వదించారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో అతిథులుగా డిస్ట్రిక్ట్ కాబినెట్ సభ్యులు లయన్ శరత్ చంద్రబాబు గారు, లయన్ ఎంవిఎస్ రంగయ్య, రీజియన్ చైర్మన్ లయన్ మనోహర్ రెడ్డి, లయన్ రాజు, ప్రోగ్రాం చైర్మన్ లయన్ అమరేందర్ రెడ్డి, కో చైర్మన్ డాక్టర్ శివానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ అఫ్ సెర్మనీగా లయన్ మదన్ మోహన్ రెడ్డి, లయన్ శివ నాగయ్య నిర్వహించారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ అధికారులు పాల్గొన్నారనీలయన్స్ క్లబ్ అఫ్ సేవా సంకల్ప్ సెక్రటరీ లయన్స్ విజేందర్ రెడ్డి తెలిపారు.

# చిలకమర్రి రవీందర్ రెడ్డినీ పరామర్శించిన మాజీ జెడ్పిటిసి పి వెంకట్రాంరెడ్డి

- జర్నలిస్ట్ కేపీ, జంగారి రవి తదితరుల పరామర్శ





షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి రవీందర్ రెడ్డినీ ఫరూక్ నగర్ మాజీ జెడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కేపీ, కాంగ్రెస్ యువ నాయకుడు జంగారి రవి పరామర్శించారు. చిలకమర్రి గ్రామంలో ఇటీవల బోనాల సందర్భంగా చిలకమర్రి రవీందర్ రెడ్డి పై హత్యాయత్నం జరిగింది. బ్లేడుతో గొంతు కోసిన నేపథ్యంలో తీవ్రంగా గాయపడ్డ రవీందర్ రెడ్డి హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రాణపరిస్థితి నుండి బయటపడ్డారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన రవీందర్ రెడ్డిని సోమవారం పలువురు పరామర్శించారు. ఆప్త మిత్రుడు స్నేహశీలి రవీందర్ రెడ్డికి గ్రామం తో పాటు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని సమాజంలో ఇలాంటి దాడులు క్షమార్హం కాదని వారు పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను ఖండన



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం మండలంలోని నారంవారిగూడెం కాలనీలో టిఆర్ఎస్ నాయకులను బిఆర్ఎస్‌లోకి చేర్చుకొని, కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేరినట్లు చేసిన తప్పుడు ప్రచారాన్ని మండల కాంగ్రెస్ ఖండిరచింది. ఈ మేరకు సోమవారం స్థానికంగా జరిగిన సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మా రాంబాబు మాట్లాడుతూ మీ మాటలు మోసపూరిత మాటలు అని గ్రహించారు కాబట్టే మిమ్మల్ని మీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించారని అన్నారు. నారంవారిగూడెం కాలనీలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వడం జరిగిందని, పామాయిల్ ఫ్యాక్టరీలకు విద్యుత్ మా ప్రభుత్వంలో ఇచ్చాము అని చెప్పుకుంటున్నారు అసలు ఆ ఫ్యాక్టరీలు తీసుకొచ్చింది మా కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో జలగం వెంకట్రావు నాయకత్వంలో పామల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరిగిందన్నారు. మీ ప్రభుత్వంలో దళిత బంధు పేరుతో కమిషన్లు దోచుకొని ఎన్నో అక్రమాలు చేశారని అన్నారు. మీ ప్రభుత్వంలో పది సంవత్సరాల్లో కనీసం ఒక్కరికైనా రేషన్ కార్డులు ఇచ్చారా అని ప్రశ్నించారు. మా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూ ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. మేము రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో చక్కటి పరిపాలన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మీరు మీ తప్పుడు ప్రచారాలు వల్ల మోసపూరిత మాటలతో ప్రజలని నమ్మించాలని చూస్తే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారంవారిగూడెం కాలనీ గ్రామస్తులు, పార్టీ నాయకులు, అశ్వారావుపేట మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** నియోజకవర్గ కేంద్రం “అనపర్తి”లో నిర్మాణం జరుగుతున్న అన్న క్యాంటీన్ పనులను సోమవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి పరిశీలనలో నిర్మాణంలో జరుగుతున్న పలు లోపాలను గుర్తించి అక్కడ నుండే ఇంజనీరింగ్ అధికారులకు ఫోన్ చేసి నిర్మాణ పనుల్లో జరుగుతున్న అలసత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు అధికారులు, నాణ్యత విషయంలో కాంట్రాక్టర్ పర్యవేక్షించడం లేదని కనీసం సిమెంట్ పని పూర్తయిన తర్వాత రోజు చేయవలసిన వాటరింగ్ కూడా చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే నల్లమిల్లి హెచ్చరించారు. మంగళవారం మళ్లీ పరిశీలించడం జరుగుతుందని లోపాలను





సహించేది లేదని ఎమ్మెల్యే నల్లమిల్లి ఈ సందర్భంగా ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), కుతుకులూరు, రామవరం సర్పంచులు గొల్లు హేమతులసి, గిరడా గంగాభవాని, కర్రి వెంకటరామారెడ్డి, ఓగిరెడ్డి రాధ, రావాడ నాగు, మేడపాటి సత్యనారాయణ రెడ్డి (అన్నవరం), భాసి, మామిడిశెట్టి శ్రీను తదితరులు ఉన్నారు.

# పేటలో జరిగే సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి


**● సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపు**




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఈనెల 26, 27 తేదీలలో జరగనున్న సిపిఐ 3 వ జిల్లా మహాసభ లను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక శ్రీశ్రీ కల్యాణవేదికలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందేళ్ల సుధీర్ఘ పోరాటల చరిత్ర కలిగి సిపిఐ ఈ దేశ నిర్మాణంలో బాధ్యతయుతమైన పాత్రను నిర్వహిస్తుందన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం కోసం సాయుధ పోరాటాన్ని నిర్వహించి నాలుగున్నర వేల మంది అమరుల ప్రాణత్యాగంతో తెలంగాణను భారత్‌లో విలీనం చేసిన చరిత్ర సిపిఐది అని అన్నారు. ఒక్క తెలంగాణలోనే నాటి సాయుధ పోరాటంలో తర్వాత పోడు, ప్రభుత్వ భూములు సుమారు 24 లక్షల ఎకరాలు ప్రజలకు సాగు భూమిగా అందించడంలో సిపిఐదే ప్రధాన పాత్ర అన్నారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ మహాసభలు జూల్కై 26, 27 తేదీలలో నిర్వహించడానికి నిర్ణయించి ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడమైనదన్నారు. భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన కోసం, సకల రంగాల్లో జిల్లా సమ్మిళిత అభివృద్ధి సాధన కోసం రానున్న మూడు సంవత్సరాల కార్యాచరణ నిమిత్తం అశ్వరావుపేటలోని శ్రీ శ్రీ కళ్యాణ వేదికలో సిపిఐ మూడవ జిల్లా మహాసభలను జరుపుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం, నారాటి ప్రసాద్, రామకృష్ణ, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, సయ్యద్ జాకీర్, చీపుర్ల సత్యవతి, గద్ద సూర్యకుమారి, షేక్ రిజ్వాన, పి చెన్నారావు, షేక్ అబ్బాస్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం మున్సిపాలిటీలో బోనాల ఉత్సవంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్









ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొని భక్తులలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కాట సుధా గారు మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. మన భక్తి, మన ఏకత్వం ఈ పండుగ ద్వారా ప్రతిఫలిస్తోంది. తల్లి ఆశీస్సులతో అందరికీ శాంతి, సంతోషం కలగాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మోఇజ్‌ను పరామర్శించిన బండి రమేష్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కూకట్పల్లి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త మోఇజ్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, సలీం, శివ చౌదరి, బాలరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ - పద్మిని దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన 'కాట' దంపతులు







తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, శాస్త్ర , సాంకేతిక శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ పెళ్లిరోజు సందర్భంగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా గారు వారి నివాసానికి వెళ్లి, పుష్పగుచ్ఛం అందించి, ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో తొట్టెల ఊరేగింపు వేడుకలు



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో సోమవారం రాత్రి భక్తిశ్రద్ధలతో తొట్టెల ఊరేగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ రెడ్డి హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు. భక్తుల జయజయకారాలతో మారుమోగిన ఊరేగింపు ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, దేవేందర్ రెడ్డి, బండిశ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ,నర్సింగరావు, మోహన్, చంద్రారెడ్డి, అనిల్, నిఖిల్ గౌడ్, అరవింద్, శివ, వికాస్, ప్రసాద్, నాని,స్థానిక నాయకులు నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య నగర్‌లో ఉచిత వైద్య శిబిరం...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమిటీ హాల్‌లో ప్రసాద్ హాస్పిటల్ సౌజన్యంతో గణేష్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ టెంట్ హౌస్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మెట ప్రసాద్ మాట్లాడుతూఆధునిక జీవనశైలిలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలని శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునే దిశగా ఇలాంటి హెల్త్ క్యాంపులు ఎంతో అవసరం" అన్నారు. శిబిరంలో ఈసీజీ, టుడిఎకో, ఎక్స్‌రే, బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోడులు, ఔషధాలు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంప్‌లో 400 మందికి పైగా కాలనీ వాసులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్స్, స్టాఫ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గత150ఏళ్లుగా ముద్దపురం కుటుంబం ఘటాలు సమర్పించడం అదృష్టంగా ఉంది...

**● ప్రముఖ సంఘ సేవకులు ముద్దపురం సహదేవ్ గౌడ్**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ లో వందల ఏళ్ల నాటి చరిత్ర గల దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ పోచమ్మ తల్లికి గత 150 సంవత్సరాలుగా మొదటి ఘటం సమర్పించడం చాలా అదృష్టంగా ఉందని ముద్దపురం సహదేవ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ముద్దపురం సహదేవ్ మాట్లాడుతూ బోనాల పండుగ ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటమాదిరిగానే ఈసారి కూడా అమ్మవారికి ఘటం సమర్పించడం పూర్వజన్మఅదృష్టంగా భావిస్తున్నానని ఆ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని యావత్ రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కంచి మహేందర్, కే.రమేష్,కే. అనిల్,కే.రాజు పటేల్, కే.పాండు,వారాల స్వామి,శివ,అభినవ్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లో భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ .

# ర్యాకల చిన్న బాలయ్య మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**- మొగలిగిద్ద గ్రామంలో బాలయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలంలోని మొగలిగిద్ద గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ర్యాకల చిన్న బాలయ్య మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాలయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు స్థానిక నాయకులు గుట్ట రాజు, అన్వారీ రాజు ,గ్రామ కమిటీ అధ్యక్షులు బాల్ రాజ్, రాము, కిరణ్, శరత్ గిద్దకట్ట శీను, సట్లపల్లి శీను, రాజు,జహంగీర్ తదితరులు బాలయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# రెడ్లపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు



**తెలుగు - వెలుగు, నంద్యాల ప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని, పరుష పదజాలంతో దూషిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రెడ్డి కమ్యూనిటీ సొసైటీ నంద్యాల అసెంబ్లీ అధ్యక్షుడు ఇడమకంటి జయ భారత్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రెడ్డి కమ్యూనిటీ సొసైటీ కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జయభారత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో ఎలాంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా రాష్ట్రంలో ఉన్నటువంటి రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వారి మనోభావాలు దెబ్బతినేలా నాయకులు దూషణలు చేస్తున్నారన్నారు. నగరి ఎమ్మెల్యేగాలి భానుప్రకాష్.. విచక్షణ కోల్పోయి, మహిళ అని చూడకుండా సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా మాజీ మంత్రి రోజా పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.

# 'ఇందిరా మహిళా శక్తి'తో ఆర్థిక ప్రగతి

**● షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**● నేడు షాద్ నగర్‌కు మంత్రి శ్రీధర్ బాబు రాక**


**● షాద్ నగర్ నియోజకవర్గంలో 3418 మహిళా సంఘాలు ● మంత్రి ఎమ్మెల్యేల చేతుల మీదుగా రూ. 3 కోట్ల 29 లక్షల చెక్కుల పంపిణీ ● మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం అంటున్న ఎమ్మెల్యే**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 3,418 మహిళా సంఘాలకు గాను జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ల చేతుల మీదుగా రూ. 3 కోట్ల 29 లక్షల చెక్కుల పంపిణీ మహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని రోస్ గార్డెన్ లో జరిగే ఈ కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం అవుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల నిర్వహణలో భాగంగా పలు సంఘాలకు రుణాలు, ప్రమాద బీమా చెక్కులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మహిళల ఆర్థిక ప్రగతి కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకా న్ని అమలుచేస్తుందని వివరించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలుకేంద్రాలు, పెరటికోళ్ల పెంపకం, డెయిరీ యూనిట్, పిండి గిర్నీ, మూడు సీహెచ్‌సీలు, స్కూల్ యూనిఫామ్ ఇతర స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లడించారు. షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన, బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంక్, ఇంకా మండల స్థాయిలో అనగా గ్రూపులకు ఎంటర్ప్రైజెస్ తదితర వ్యాపార కేంద్రాలను పెట్టిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 3418 సంఘాలు రుణాలు సకాలంలో చెల్లించడంతో రూ 3.29 కోట్ల వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లించనుందని అన్నారు. రుణాలు చెల్లించడంలో జిల్లా రాష్ట్రంలో షాద్ నగర్ ప్రత్యేకంగా నిలిచిందని తెలిపారు. ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఉచిత బస్సు, విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందజేస్తు న్నదని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద అందిస్తున్న ఆర్థికసహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాము ఉపాధి పొందుతూ మిగతా వారికి పని కల్పించే స్థాయికి మహిళలు ఎదుగుతున్నారని వివరించారు. ప్రత్యేక ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాలకు ఆర్థిక ప్రగతి లభించే విధంగా చూస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మూడువేల 3418 సంఘాలకు గాను 3.29 కోట్ల రూపాయలు చెక్కులు రేపు అందజేస్తామని తెలిపారు. కేశంపేట మండలంలో 766 సంఘాలకు గాను 68 లక్షల పైచిలుకు చెక్కులు అందజేస్తామని, అదేవిధంగా కొత్తూరు మండలంలో 345 మహిళా సంఘాలకు గాను 39 లక్షల రూపాయలు, చౌదరిగుడ మండలంలో 46 సంఘాలకు గాను 47 లక్షలు, కొందుర్గు మండలంలో 382 సంఘాల గాను 39.94 లక్షల రూపాయలు, నందిగామ మండలంలో 472 సంఘాలకు గాను 44.55 లక్షల రూపాయలు చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సంఘాల సభ్యులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు.




# ఘనంగా బోనాల మహోత్సవ కార్యక్రమం

నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ బోనాల జాతర ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి జగదీశ్వర్ గౌడ్ శేరీ లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులైన కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఉత్సాహంగా సంతోషంగా జరుపుకున్న కాలనీ ప్రజలు. నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ, అమ్మవారి ఆలయ అర్చకులు సందీప్ తివారి, రాజు శర్మ, ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, రవి నాయక్, కావాటి చంద్రశేఖర్ యాదవ్, ఫోటో స్టూడియో వెంకటేష్ ముదిరాజ్, తెలుగు సుభాష్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సత్తెమ్మ, జయా రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, రాధా రాణి రెడ్డి, మని మేఘమాల, శారద, ప్రసాద్ యాదవ్, భేరి శ్రీనివాస్ యాదవ్, నరేష్ నాయక్, రవి నాయక్, అన్నదొర, తిరుమలేష్, దయాసాగర్, గణేష్ నాయక్, బాలరాజ్ నాయక్, కార్పెంటర్ ప్రసాద్ చారి, విట్టల్ నాయక్, రాజు నాయక్, డీజే భవన్, రాజు, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్ బ్యాండ్ మేళం రాజు బృందం, పెద్ద ఎత్తున కాలనీవాసులందరూ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచెమ్మ తల్లి బోనాల జాతర ఉత్సాహం పండుగ వాతావరణం లో ఘనంగా జరుపుకోవడం కనులవిందయింది. కాలనీ మొత్తం బోనాల ఊరేగింపులో ఆ అమ్మవార్ల భక్తిలో తరించిపోయింది. కరీంనగర్ కొండా రవి యాదవ్ బృందం ఒగ్గు కళాకారుల పోతురాజుల కోలాహటాలు డప్పు చప్పుళ్లు మరియు డీజే ద్వారా కాలనీ నిండుగా అమ్మవార్ల పాటలతో ధూమ్ ధామ్ గా ఉగ్రూతలూగించే డాన్స్ లతో కాలనీవాసులు ఆనందంతో సంతోషంతో కేరింతలు కొడుతూ పండుగ జరుపుకున్నారు. అమ్మవారికి మేక పోతుల బలీ, కోడిపుంజులతో బలి ప్రసాద రూపంలో తెలంగాణ సాంస్కృతి తరతరాలుగా వస్తున్న అమ్మవార్ల బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనంద్ దాయకం. ఈ కార్యక్రమానికి లోకల్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, బిజెపి పార్టీ బంజారా మోర్చా అధ్యక్షులు హనుమంత నాయక్, మరియు ప్రజా ప్రతినిధులు హాజరై పూజ చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. శేరి లింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి పూజలు చేశారు. హైటెక్ సిటీ మాదాపూర్ కార్పొరేటర్లు పూజితగారు, జగదీశ్వర్ గౌడ్, దంపతులు అమ్మవారి సేవలో పాల్గొని పూజలు చేసి బోనం సమర్పించారు. ఆహ్వానితులు పెద్దలు మహిళా సంఘాలు యువజన సంఘాలు ముఖ్యంగా శేరీ లింగంపల్లి ప్రాంతం నుండి అనేకమంది అభిమానులు మహిళామణులు పెద్దలు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ ఘనంగా పూజలు చేయడం గొప్ప విశేషం. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ ప్రొప్రైటర్ కుషన్ రెడ్డి, మౌలానా, వేలు, పాల్గొని పూజలు చేశారు. కాలనీ ఉప అధ్యక్షులు నరసింహయాదవ్, రాయుడు మరియు ఆలయ కమిటీ సభ్యులందరూ పాల్గొని కాలనీబోనాలతో ఊరేగింపుగా వచ్చు పూజలు చేసి బోనాలు సమర్పించి జాతర ఉత్సవ వాతావరణంలో బోనాల పండుగను సంతోషంగా నిర్వహించడం జరిగింది నేతాజీ నగర్ లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా సహకరించిన కాలనీ పెద్దలకు మహిళా సోదరులకు యువజన నాయకులకు చందానగర్ పోలీస్ వారికి మరియు జిహెచ్ఎంసి మరియు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి బోనాల పండుగలో పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేసినారు బేరి రామచందర్ యాదవ్.











## పిఎసి చైర్మన్ గాంధీ మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిలకు బోనాల శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని బోనాల జాతర శుభాకాంక్షలు తెలుపుతూ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఎమ్మెల్యే గాంధీ నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీకాంత్, స్థానిక నాయకులు శ్రీనివాస్, సంజీవరెడ్డి, రాజు యాదవ్, శ్రీధర్ రావు, లక్ష్మయ్య, మల్లయ్య తదితరులు ఎంపీని కలిసి అభినందనలు తెలిపారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...




**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదిన సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలోని అమ్మవారి ఆలయాలలో జరిగిన బోనాల ఉత్సవాలలో వివేకానంద నగర్ డివిజన్ స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, మాచర్ల భద్రయ్య, జగదీష్ గౌడ్, రవీందర్, నరహరి, ప్రవీణ్, బాబురావు, మధు, బాబు, మాధవి రెడ్డి, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్

**● నెక్కొండ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు బిర్రు వేణు**

**నెక్కొండ జూలై 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలలో పావని ఫోటో స్టూడియో. సీనియర్ ఫోటో గ్రాఫర్ తాటిపాముల వెంకటేశ్వర్లు. కుమారుడు విషువర్ధన్. దురదృష్టవశాతు. ఇటీవల మరణి ంచడం జరిగింది. అందుకు గాను నెక్కొండ మండలంలో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ సంఘ సభ్యులందరు వెల్లి వాళ్ళ కుటుంబన్ని పరామర్శించడం జరిగింది. దీనికి మండల అధ్యక్షులు బిర్రు. వేణు మాట్లాడుతూ ఇది బాధాకరమైన విషయం అ కుటుంబానికి తీరని లోటు అని బాధ వ్యక్తం చేయడం జరిగింది. అలాగే గౌరవ సభ్యులు. కూడికల రఘూవీర్. పసునూరి సూర్యనా రాయణ. వాళ్ళ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని చెప్పడం జరిగింది. మండల కమిటీ మెంబెర్స్. ఉపాధ్యక్షులు. ఏకంభ్రంకార్యదర్శి. దేవేందర్. కోశాధికారి. వినోద్. సంఘ సభ్యులు. రత్నం, సారంగపాని. యాకయ్ అశోక్, మధుశేఖర్. సతీష్, సుమన్, రాము, నవీన్, లింగ్, రమేష్, రాంబాబు, తదితర నెక్కొండ మండల ఫోటోగ్రాఫర్ మిత్రులందరూ పాల్గొన్నారు.



# ఫుట్ పాత్‌లపై కబ్జాలు...



# ఇబ్బందుల్లో ప్రజలు....

**కరెంటు తొలగించారు మరి.. డబ్బాల సంగతేమిటి సారు...**

**తూతూ మంత్రంగా అధికారులు స్పందన...**


**తప్పని ట్రాఫిక్ తిప్పలు, చాలన్ల కష్టాలు...**

**ప్రజల ప్రాణాలు కాపాడాలన అవసరం లేదా...**

**పెద్ద సార్లు వస్తేనే... ఫుట్ పాత్  వ్యాపారులను తొలగిస్తారా సారు..**

**మా ప్రాణాలు గాలిలో కలిసిన పర్వాలేదా సార్లు...**








**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:**

రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం జాతీయ రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రజలకు సేవలు అందించాలని ఒకవేళ రోడ్లపై కబ్జాలు ఫుటపాటి వ్యాపారులు తొలగించి ఇబ్బందులు లేకుండా చూడాలని అటు జిహెచ్ఎంసి అధికారులకు ఇటు ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగానికి మొట్టికాయలు వేసిన దున్నపోతు మీద వాన కురిసిన అన్న చందంగా పరిస్థితి తయారయింది.. అప్పటికి మాత్రమే తూతూ మంత్రంగా తొలగించి వాటి ఫోటోలు న్యాయస్థానానికి సమర్పించి మామ అనిపిస్తున్నారు. కానీ శాశ్వత పరిష్కారం ఎక్కడ చేపట్టడం లేదు అంతేకాదు రాజకీయ జోక్యం ఉండడంవల్ల తాము ఏమి చేయలేకపోతున్నామని కొంతమంది అధికారులు చెప్పకనే చెబుతున్నారు ఫుట్పాత్ వ్యాపారులపై రాజకీయ నాయకుల పెత్తనం ఏమిటి అని వాహనదారులు దుమ్మెత్తి పోస్తున్నారు... ఈ జాతీయ రహదారిపై ఎక్కడో ఒక దగ్గర ప్రతిరోజు ప్రమాదాలు జరిగి మృతి చెందుతున్న సంఘటనలు కోక్క కోలలు... అయినప్పటికీ జిహెచ్ఎంసి అధికారులు ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడంలేదని వాహనదారులు మండిపడుతున్నారు... ఎవరో ఓ పెద్ద సారు వస్తున్నారని అప్పుడు హడావుడి చేసి పొట్టుపాతలను తొలగించి ఆ తర్వాత యధారాజా తథా ప్రజా అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. తెలంగాణ తెలుగు వెలుగు పత్రికల్లో ఈనెల 15వ తేదీన వచ్చిన పార్కింగ్ కు లేకుండా జాతీయ రహదారి కబ్జాలు...!! అన్న శీర్షికకు ట్రాఫిక్ పోలీస్ అధికారులు, విద్యుత్తు అధికారులు కరెంటు మీటర్లను తొలగించారు. కానీ ఫుటపాటి వ్యాపారులపై ఉన్న డబ్బాలను తొలగించలేదు దీనిపైన వాహనదారులు పాదాచార్యులు అధికారులపై ఎందుకు తీయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యాపారు ల వల్ల లోపాయికారి ఒప్పందాలు ఏమైనా ఉన్నాయా అంటూ నిలదీస్తున్నారు. ప్రతి రోజు ఈ జాతీయ రహదారిపై వేలాది సంఖ్యల్లో వాహనాలు నడుస్తూ ఉన్నాయి. అటు ఇటు రోడ్డు దాటాలంటేనే తల ప్రాణం పెట్టుకొని నడవ వలసిన పరిస్థితి ఏర్పడింది దానికి తోడు రోడ్డు పక్కలోనే ఈ వ్యాపారాలు కొనసాగడం వల్ల స్పీడుగా వస్తున్న అహనాదారులు గమనించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా రోడ్డు పక్కన ఉన్న వ్యాపారులపై స్పీడుగా వచ్చి నా లారీ వ్యాపారులను బలి తీసుకున్న సంఘటనలు చాలానే ఉన్నాయి అలా జరగకుండా ఇక్కడ ఉన్న వ్యాపారుల కు ప్రమాదాలు జరగకుండా నివారించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతిరోజు ట్రాఫిక్ రద్దీతో కనిపించే నగరంలో పాదాచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లు వ్యాపార కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయి. అనేక వ్యాపార సముదాయాలకు అడ్డాగా మారి కబ్జా కోరల్లో చిక్కుకుపోయాయి. ప్రజలు నడవడానికి కూడా వీలు లేనంతగా మారిపోయాయి. అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుం డడంతో ఫుట్ పాత్ ల మీద వ్యాపారం చేసుకునే వారికి అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రజాసౌకర్యార్థం కోట్లాది రూ.ల వ్యయంతో నిర్మించిన ఫుట్ పాత్ లు చిరువ్యాపారులకు కేంద్రంగా మారడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఫుట్ పాత్‌ల కబ్జా, ఇబ్బందుల్లో పాదచారులు.

మియాపూర్ నుంచి చందానగర్ వైపు వెళ్లే జాతీయ రహదారిలో, లింగంపల్లి నుండి మియాపూర్ వైపు వెళ్లే జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ ను కబ్జాచేసి కొంతమంది వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అసలే రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారుల్లో నడక దారిన వెళ్లే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఫుట్ పాతుల పై వ్యాపారా డబ్బాలు, దుకాణాలు ఉండడంతో నడకదారిన వచ్చేవారు రోడ్డు మీద నుండే నడవాల్సి వస్తుంది.


GENERAL NEWS
మంగళవారం, 15 జులై 2025
తెలంగాణ తెలుగు-వెలుగు
6

పార్కింగ్‌కు లేకుండా జాతీయ రహదారి

కబ్జాలు.....!!

● ఫుట్ పాత్   వ్యాపారాల వద్ద నెల వారి మాముళ్లు ఎవరికి... వారు ఎవరు...?
● జిహెచ్ఎంసి ఆదాయానికి గండి...
● టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించరు ...ట్రాఫిక్ పోలీ పట్టించుకోరు...

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి: చందానగర్ సర్కిల్ పరిధిలో గల 65 వ జాతీయ రహదారి పక్కన ఉన్న ఫుట్ పాత్ లు కబ్జా జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరవయ్యారు. వాహనాదారులకు, పాదాచారులకు ఎన్ని ఇబ్బందులు కలిగిన ఫుట్ పాత్ పై కబ్జాలను తొలగించడంలో ఇటు ట్రాఫిక్ పోలీసులు, అటు జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అదికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవసాదిస్తున్నారని హనాదారులు ఆరోపణ లు చేస్తున్నారు. మియాపూర్ నుండి బి హెచ్ ఈ ఎల్ వరకు ఇరువైపులా వద్ద ఫుట్ పాత్ ను కబ్జా చేసి యదేచ్ఛగా వీధి వ్యాపారాలు తమ వ్యాపారాలను నిర్విఘ్నంగా నిర్వహించడంతో షాపులకు వచ్చే , వాహనదారులు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. పార్కింగ్ చేయలేకుండా కార్లు ,ద్విచక్ర వా వాహనాలు పెట్టుకోకుండా కబ్జా చేసి డబ్బాలు వ్యాపార బండ్లు వేయడంతో రోడ్లపై వాహనాలు పెట్టి వెళు తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు, రోడ్డుపై వాహనాలు పెట్టడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది దీంతో పాటు ట్రాఫిక్ పోలీసులు వచ్చి చలాన్లు విధిస్తున్నారన్నారని. వీధి వ్యాపారాలు నిర్వహించడంతో రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేసి రోడ్డు జామ్ చేస్తున్నారని మండిపడుతున్నారు దీనివల్ల చాలా ఇబ్బందులు కలుగురున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం వేస్తున్నారు. గతంలో అనేక సార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు, ఫిర్యాదులు చేసిన తూతూ మంత్రంగా తొలగించి మరుసటి రోజు వ్యాపారులకు ఏర్పాటు చేసుకునేందుకు సహకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరికి స్థానికంగా కొంతమంది ప్రజా ప్రతినిధుల సహకారాలు, వసూలు చేసుకునే వారి నుండి పుష్కలంగా అండదండలు ఉన్నాయని అందువల్లనే రెచ్చిపోయి తొలగించిన వాటి స్థలం లోనే యధావిధిగా డబ్బాలను పెట్టుకొని లక్షల వ్యాపారాల వ్యాపారం కొనసాగిస్తున్నారని , ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఉదయం నుండి రాత్రి వరకు టిఫెన్ సెంటర్ గప్పుష్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పాన్ డబ్బాలు, టీ కోట్లు, గోలి సోడాలు, మిర్చి బజ్జి, పండ్ల బండ్లు, వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేసిన ఈ డబ్బాలను తొలగించకుండా మౌనం వహించడం వెనుక అంతర్యేమిటిదో ఉన్నత అధికారులకే తెలియాలి. గతంలో టౌన్ ప్లానింగ్ కిందిస్థాయి అధికారులకు ఈ ఫుట్ పాత్ వ్యాపారుల నుండి నెలనెల కిరాయిలు వస్తాయని ఈ అక్రమ సంపాదన కోసమే సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్ వ్యాపారులను పెంచి పోషిస్తున్నార నే ఆరోపణలు. వినవస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ సిబ్బంది, పారిశుద్ధ అధికారుల పై ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి కె చందానగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి, ఉప కమిషనర్ శశిరేఖ రెడ్డి లు స్పందించి ఉన్న కబ్జాలను తొలగించి ప్రజలకు వాహనాలు పార్కింగ్ చేసే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సెల్లార్లు ఉన్నప్పటికీ ఆ ప్లేస్ లలో యజమానులు అద్దెలకిచ్చుకొని పార్కింగ్ లేకుండా వ్యాపారులకు ఇస్తు సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు అభిప్రా యపడుతున్నారు ఖాళీ ప్లేస్లలో సైతం అద్దెలకించుకొని లక్షల రూపాయలను స్థల యజమానులు పోగు చేసుకుంటున్నారని వాటిని కూడా తొలగించాలని ప్రజలు కోరుచున్నారు

ul 2025
s://epaper.telanganateluguvelugu.com/clip/3667
తెలుగు-వెలుగు

రయ్యిమని దూసుకొచ్చే వాహనాల పక్కన భయపడుతూ నడక సాగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకునే వాళ్ళు లేకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. చందానగర్ జీహెచ్ఎంసీ అధికారుల పట్ల ఆరోపనలు సైతం వెల్లివిరుస్తున్నాయి.

### సైకిల్ ట్రాక్‌లు సైతం ఆక్రమణ..

జీహెచ్ఎంసీ నూతనంగా కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్ లు సైతం కబ్జా కోరల్లోనే మునిగిపోయాయి. ఫుట్ పాత్ కు ఆనుకొని సైకిల్ ట్రాక్ లు నిర్మించడంతో ఫుట్ పాత్ కబ్జా దారులు మరో అడుగు ముందుకు వేసి ట్రాక్ లో సైతం తమ వ్యాపారాలు పొడగిస్తున్నారు. అటు ఫుట్ పాత్, ఇటు సైకిల్ ట్రాక్ లు కబ్జా కావడంతో నడిచే వారికి దేవుడే దిక్కు అన్నచందంగా ఉంది పరిస్థితి.

### పార్కింగ్ స్థావరంగా ఫుట్ పాత్‌లు..


కొంతమంది తమ షాపుముందు ఉన్న ఫుట్ పాత్ ను ఆక్రమించి డబ్బాలు ఏర్పాటు చేసి కిరాయికి నడిపిస్తుంటే మరో పక్క యదేచ్ఛ గా పార్కింగ్ స్థావరంగా ఏర్పాటు చేసుకొని వ్యక్తిగత సెక్యూరిటీని ఏర్పాటు చేసుకొని మరీ వ్యాపారులు సాగిస్తున్నారు. తార్నాకలోని కొన్ని హొటల్ యాజమాన్యం ఇదే ట్రెండ్ ఫాలో అవుతుంది. నడిచేవారికి దారి లేకుండా చేస్తున్న వారికే అధికారులు వత్తాసు పలుకు తుండడంతో పదా చారాలుకు తిప్పలు తప్పడం లేదు.

### తూతూ మంత్రంగా అధికారులు స్పందన..

ఫిర్యాదులు అందితే తప్ప స్పందించని చందానగర్ జీహెచ్ఎంసీ అధికారులు తమ ఉనికి కోసం చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్భాటం చేసి చేతులు దులుపుకుంటున్నారు. పరిస్థితి మరుసటి రోజు మళ్ళీ అలాగే ఉంటుంది. మియాపూర్ నుంచి చందానగర్ వెళ్లే మార్గంలో ఉన్న వీధి వ్యాపారులు హొటల్ వాళ్ళు ఫుట్ పాత్ ను కబ్జా చేసి పార్కింగ్ ఏర్పాటు చేసుకున్నారు. ఫిర్యాదు వచ్చిందని చందానగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఫుట్ పాత్ ను కూల్చివేసి చేతులు దులుపుకున్నారు. మరుసటి రోజు అందమైన రంగులతో పార్కింగ్ ట్రాక్ నిర్మించుకొని యథేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. చందానగర్ నుండి మియాపూర్ వెళ్లే మార్గంలో ఇదే పరిస్థితి.

### తప్పని ట్రాఫిక్ తిప్పలు, చాలన్ల కష్టాలు...

ఫుట్ పాత్ కబ్జాల కారణంగా ప్రజలకి ట్రాఫిక్ తిప్పలు, చలాన్ల కష్టాలు తప్పడం లేదు. అసలే ఫుట్ పాత్ కబ్జాలు అందులో పార్కింగ్ లేని హొటళ్ళ కారణంగా మదినగూడలో నిత్యం ట్రాఫిక్ సమస్య కొనసాగుతుంది. హొటళ్ళకు వచ్చే వారు తమ వాహనాలను రోడ్డు మీదనే పార్కింగ్ చేయాల్సి వస్తుంది. దీంతో ట్రాఫిక్ సమస్య ఇబ్బందిగా మారుతుంది. పార్కింగ్ లేని హొటళ్ళ మీద అధికారులు, ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోరు కానీ వాహనదారుల మీద చలాన్లను వేస్తున్నారు. అసలే జాతీయ రహదారి కావడంతో రోడ్డు పై వెళ్లే వాహనదారులకు చాలా ఇబ్బందిగా మారుతుంది. ఇక పాదచారుల కష్టాలు దేవుడికే తెలుసు అన్నట్టు ఉంది.



# నియోజకవర్గంలోని వెల్లాల, కుమ్మరి పల్లె

## ● ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు



**ప్రొద్దుటూరు జులై 21:** నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెల్లాల ఆలయం, కుమ్మరి పల్లె రామాలయం అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యాయని ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు దేవాలయాల నిర్మాణాలకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి ప్రభుత్వం నుండి సిజిఎఫ్ నిధులు విడుదల చేశారని వివరించారు. నియోజకవర్గంలోని రాజుపాలెం మండలం వెల్లాల గ్రామం శ్రీ చెన్నకేశవ, సంజీవరాయ, భీమ లింగేశ్వర స్వామి దేవస్థానాలకు 3,20,00,000, ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామం కుమ్మరి వీధి శ్రీరామాలయం దేవస్థానానికి 24,00,000 విడుదల చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. కాగా ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయమై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# పారిశుధ్యం, రోడ్ల మరమ్మత్తుల విషయంలో అలసత్వం వలదు

## ● మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



**ప్రొద్దుటూరు జులై 21:-** పారిశుధ్యం, రోడ్ల మరమ్మత్తుల విషయంలో అలసత్వం వలదని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య తెలిపారు. సోమవారం ఆయన నియోజవర్గ పరిధిలోని విరాట్ నగర్ నందు రోడ్లు బాగలేక ప్రజలు వాహన రాకపోకలకు ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకొని స్థానిక ప్రదేశాలకు అధికారులతో కలసి వెళ్లిన రోడ్లు, డ్రైనేజి కాలువలను పరిశీలించారు. రోడ్డు, పారిశుధ్య సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ రామకృష్ణ, ఆర్.డబ్ల్యూ.ఎస్. అసిస్టెంట్ ఇంజనీరు భరత్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, కుళాయిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, డి.పుల్లయ్య, డీలర్ శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# 150 ఏళ్లుగా ముద్దపురం కుటుంబం ఘటాలు సమర్పణ



**కూకట్ పల్లి జూలై 21:-** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ లో వందల ఏళ్ల నాటి చరిత్ర గల దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన అమ్మవారికి150గా ఏళ్లు శ్రీ పోచమ్మ తల్లికి మొదటి ఘటం సమర్పించడం చాలా అదృష్టంగా ఉందని ముద్దపురం సహదేవ్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ముద్దపురం సహదేవ్ మాట్లాడుతూ బోనాల పండుగ ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటమాదిరిగానే ఈసారి కూడా అమ్మవారికి ఘటం సమర్పించడం పూర్వజన్మఅదృష్టంగా భావిస్తున్నానని ఆ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని యావత్ రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కంచి మహేందర్, కే.రమేష్,కే.అనిల్,కే.రాజు పటేల్, కే.పాండు,వారాల స్వామి,శివ,అభినవ్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్




**చెన్నూరు జూలై, 21:-** జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు, పి చంద్ర నాయక్ సోమవారం చెన్నూరు రైతు సేవా కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేసి యూరియా స్టాక్ ను పరిశీలించడం జరిగింది.అలాగే రైతులకు యూరియాను సరఫరా చేయడం జరిగింది. రైతులతో మాట్లాడుతూ రైతులు అవసరం అయినా దానికంటే యూరియాని ఎక్కువ వేస్తున్నారని దాని వలన భూసారం దెబ్బతింటుందని ఖరీఫ్లో రైతులు ఎకరాకు యూరియా 100 కేజీలు మూడు దఫాలు గా వేసుకుంటే సరిపోతుందని దుక్కి లో పోటాష్ ఎరువు ను తప్పనిసరిగా వేసుకోవాలని తెలియజేశారు తగినంత యూరియా నిల్వలు జిల్లా లో ఉన్నాయని రైతు సేవా కేంద్రం కి సరఫరా చేస్తామని రైతులు యూరియా గురించి ఆందోళన చెందవద్దని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి ఎస్ గోవర్ధన్ మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి గ్రామ వ్యవసాయ సహాయకురాలు రెడ్డి నాగేశ్వరి హార్టికల్చర్ ఎంపిఈఓ లక్ష్మీదేవి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 124 తాత్కాలిక ఉపశమనమే...




**ప్రొద్దుటూరు జులై 21:-** జీవో నెంబర్ 124 తాత్కాలిక ఉపశమనమే అని ఏఐటియుసి అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 124 ను ఏఐటియుసి అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నదన్నారు. రాష్ట్రంలోని మునిసిపల్ అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం 21000 24,500 వేతనాలు గ్రేడ్ల వారీగా చెల్లించాల్సి ఉంటే అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం 18500, 21500, 24,500 రూపాయల వేతనాలుగా కోతకోసి 3000 రూపాయలు మాత్రమే పెంచడం సమంజసం కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి చైతన్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి మధు, ఉపాధ్యక్షులు రాజేష్, మున్సిపల్ నేతలు లక్ష్మీదేవి,అరుణ్, ప్రభాకర్ లు పాల్గొన్నారు.


# 27న శ్రీ గణేష్ ఉత్సవ నగర కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సభ



**ప్రొద్దుటూరు జులై 21:-** ఈ నెల 27వ తేదీ ఆదివారం శ్రీ గణేష్ ఉత్సవ నగర కేంద్ర కమిటి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం, శ్రీ ఆచలానంద ఆశ్రమము పూజ్యశ్రీ విరజానంద స్వాములవారి సభను స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమంలో నిర్వహిస్తున్నామని ప్రొద్దుటూరు శ్రీ గణేష్ ఉత్సవ నగర కేంద్ర కమిటి అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో గత 45 సంవత్సరాలుగా శ్రీ గణేశ్ ఉత్సవాలను, ఉత్సవాల అనంతరం ఊరేగింపులతో అత్యంత వైభవోపేతంగా గణేశ్ నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని, కాగా 25 సంవత్సరాల క్రితం వరకు ఈ కార్యక్రమము ప్రొద్దుటూరు నగర ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహింపబడేదని, కాని హిందువుల సమైక్యతను, చైతన్యాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలోని అనేక గణేశ ఉత్సవ కమిటీల అభ్యర్ధన మేరకు నగరంలోని గణేశ్ ఉత్సవ కమిటీలను కలుపుకొని విశ్వహిందూ పరిషత్ మరియు భజరంగదళ్ అశీస్సులతో ఒక నగర ఉత్సవ కేంద్ర కమిటిని ఏర్పాటు చేసుకొని ఈ సంవత్సరం ఆగస్టు 27న వినాయక చవితి పండుగ సందర్భంగా అన్ని గణేశ్ కమిటిలు కేంద్రకమిటి అధ్వర్యంలో గణేశ్ ఉత్సవాలను మరియు సామూహిక నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు నగరాన్ని 6 విభాగాలుగా విభజించి, ప్రతి విభాగ్ నందు కొంతమంది ప్రముఖ్ లను నియమించడం జరిగిందని, పల్లేటి వెంకట సుబ్బారెడ్డి, కొండయ్య, చౌడప్ప, సురేంద్ర, రెడ్డి కుమార్, బాబ్జీ అధ్యక్షతన ఈ ప్రముఖలు తమకు కేటాయించిన ప్రాంతాలలో స్థానిక గణేష్ మండపాల నిర్వాహకుల వివరాలు సేకరించి, సదరు మండపాల నిర్వహణలో తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని వివరించడానికి గాను జులై 27 ఆదివారం శ్రీ కృష్ణ గీతాశ్రమములో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశామని, ఇందులో నగరంలోని అన్ని గణేశ్ ఉత్సవ కమిటీల వారు, కుల సంఘ సభ్యులు, నగర పెద్దలు పాల్గోని స్వామీజ్ వారి సందేశం విని, నగర ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. నగర కేంద్ర కమిటి కార్యాచరణలో భాగంగా, నగరంలోని గణేశ్ ఉత్సవ మండపాల సామూహిక నిమజ్జన శోభాయాత్రను, నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుటకు తగు ఏర్పాట్లను ప్రభుత్వం వారు నిర్వహించుటకు వెంటనే ఒక కో-ఆర్డినేషన్ సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించవలెనని జిల్లా పాలనా యంత్రాంగాన్ని మరియు డివిజనల్ స్థాయి అధికార యంత్రాంగాన్ని ఈ సందర్భంగా కోరారు. సింగిల్ విండో పద్ధతిలో ఎలాంటి జాప్యం లేకుండా పబ్లిక్ స్థలాలలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను తగు అనుమతులు ఇవ్వడం (పోలీస్, ఎలక్ట్రికల్, మునిసిపల్ %ఽ% ఫైర్) మొదలైనవి చేయాలని,సామూహిక నిమజ్జన శోభాయాత్రకు తగు బందోబస్తు ఏర్పాటు చేయాలని, నిమజ్జన స్థానంలో పోలీసు బందోబస్తు, క్రేన్లను, బారీకేడింగ్, మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంపులు, నీటి తెప్పలు, బోట్లు, గజ ఈతగాళ్ళను, ఫైర్ టెండర్స్, శానిటేషన్ ఏర్పాటు చేయాలని, క్రౌడ్ మేనేజ్మెంట్ను నిర్వహించాలని, సామూహిక నిమజ్జన శోభాయాత్రకు గాను అందరితో చర్చించి, ఒక ర్యూట్ మ్యాప్ను రూపొందించి, అధికారులకు అందజేయబడుతుందని వివరించారు. నగరంలో అన్ని గణేష్ మండపాలను పరిశీలించి, ఆ మండపాల అంకరణ, పూజా విధానము, వారు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను వరిశీలించి ఉత్తమ గణేష్ ఉత్సవ కమిటీని ఎంపిక చేసి వారికి 25000/- నగదు ప్రోత్సాహకం ప్రకటించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రమేష్, నగర అధ్యక్షుడు నాగమునిరెడ్డి, శ్రీ గణేష్ ఉత్సవ నగర కేంద్ర కమిటి సభ్యులు రెడ్డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలి

## ● అన్న దాత సుఖీభవ అమలులో జాప్యం ● ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి




**ఉరవకొండ జులై 21:-** పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు తక్షణమే చెల్లించాలి. కూలీలకు పనిముట్లు అందజేయాలి. అన్నదాత సుఖీభవ పథకం అమలులో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ దాని అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి మండల కార్యదర్శి నెట్యం మధుసూదన్ నాయుడు ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ రూ 20వేలు ఇస్తానని హామీలలో భాగంగా ఇప్పటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాయిదాలు వేస్తూనే ఉందన్నారు ఇప్పటికే రైతులు పంటలు వేసుకుని అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారన్నారు ప్రభుత్వం ఇస్తామన్న రైతులకు అన్నదాత సుఖీభవ కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు వెంటనే రైతులకు వ్యవసాయ కార్మికులకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ రైతుల ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ కూలీలకు గత నాలుగు నెలల నుండి పనులు చేసినటువంటి వేతనాలు చెల్లించకుండా ఏడు ఎనిమిది వారాల బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉపాధి హామీ నిధులు వేతనాలు ఉపాధి శ్రామికుల అకౌంట్లకు జమ చేయాలని డిమాండ్ చేశారు అడిగిన అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలని రోజు వేతనం 307 రూపాయలు చెల్లించాలని ఉపాధి హామీ శ్రామికులకు పనిముట్లు గడ్డపార పార గంప గుణపం ఇవ్వాలని డిమాండ్ చేశారు కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు వెంటనే అందరికీ ఇవ్వాలని కార్డులు ఉన్నవారికి బ్యాంకు రుణాలు అన్నదాత సుఖీభవ సబ్సిడీ విత్తనాలు ఎరువులు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మురళి రవి సిద్ధప్ప జ్ఞానమూర్తి కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ వెంకటేశు మండల నాయకులు సుంకన్న బ్రహ్మయ్య నారాయణస్వామి తిమ్మప్ప వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు

# జాతీయ ఆర్ఎంపీ, పీఎంపీల ఆత్మీయ సమావేశం: కొండి శెట్టి సురేష్



**విజయవాడ జులై 21:-** జాతీయ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం, ఆర్ యం పి, పి యం పి. సంఘాల సమాఖ్యఆత్మీయ సమావేశం విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ నందు, తెలంగాణ, (హైదరాబాద్) విశాఖపట్నం, మార్కా పురం, ఖమ్మం, కృష్ణ,ఏరియా ల ప్రధాన నాయకులతో అంగరంగ వైభవం తో విజయవాడ అక్కినేని హాస్పిటల్ చైర్మన్ డా.అక్కినేని మణి నాయకులకు నేటి వైద్య విధానం లో వచ్చిన మార్పుల గురించి మహిళలు ఆరోగ్యం పట్ల తీసుకోవాలి జాగ్రత్తల గురించి వారి వద్ద వున్న అధునాతన పరికరాల గురించి దేశ విదేశాల్లో ఆమెకున్న వైద్య అనుభవాన్ని సభ్యుల కు అవగాహన కల్పించడం జరిగింది సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యం తో, హాజరై న నాయకులు అందరికి ఘనంగా సన్మానించడం జరిగింది నాయకులను ఫెడరేషన్ అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా కొండి శెట్టి సురేష్ బాబు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు, అలాగే వివిధ ఏరియా ల నుండి తెలుగు రాష్ట్రాల్లో నుండి వచ్చిన నాయకులు, ప్రభుత్వం అమలు పరుస్తానని మాట ఇచ్చిన GO.,429GO, 465 ల గురుంచి ప్రభుత్వం కు మరొక సారి గుర్తు చేశారు,. తెలంగాణ నుండి గ్రామీణ వైద్యుల అధ్యక్షులు అశోక్ ఉక్కుల ముఖ్యఅతిథిగా కె రాంబాబు చైర్మన్ అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ విజయవాడ గ్రామీణ వైద్యులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు ప్రకాశం జిల్లా నుండి మార్కాపురం నుండి మౌలాలి మార్కాపురం కమిటీ ముఖ్య నాయకులుఅల్లూరి హుస్సేన్ వలీ మొహమ్మద్ భాషా నవాబ్ రసూల్ ఆంజనేయులు స్వరూప్ కుమార్ దేవా షేక్ పాషా సయ్యద్ భాషా షేక్ ఖాన్ మొహిద్దీన్ శేఖర్ పాల్గొన్నారు కర్నూలు నుండి ఖమ్మం నుండి విశాఖపట్నం నుండి నాయుడు జిల్లా కమిటీ నాయకులు గౌరీ శంకర్ సాయి కుమార్ లింగ రాజు ఎస్ పి రావు స్వామినాథ కృష్ణ కె వీ కృష్ణ వివిధ ప్రాంతాల నుండి ముఖ్య నాయకులు పాల్గొన్నారు కృష్ణా జిల్లా మచిలీపట్నం నుండి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ప్రసంగించారు,. మచిలీపట్నం నాయకులు బి ఆర్ ఆంజనేయులు. నందగోపాల్, డేవిడ్ రాజు, కోటేశ్వరరావు, రాజా రత్న సందీప్ కుమార్, దుర్గా రావు, హరి ప్రసాద్, రాజేష్, సురేష్ మల్లికార్జునుడు, ఆకాంక్ష, సునీత లు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు త్వరితగతిన పరిష్కారం చూపండి

## ● ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్




**కడప జులై 21 :-** పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సబా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,ఎస్డీసీ వెంకటపతి, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


# పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకి అన్యాయం జరగనివ్వము

● ఎమ్మెల్యే పరిటాల సునీత ఉండగా మీకు ఏ నష్టం జరగదు ● ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కార్యకర్తలకు హామీ ● రాప్తాడు టిడిపి కార్యాలయంలో పార్టీ నాయకులతో కీలక సమావేశం ● హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, ఎంపీ పార్థసారథి




**రాప్తాడు జులై 21:-** తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగనివ్వమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. రాప్తాడు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన కీలక నాయకులు, కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు పాల్గొన్నారు. గత వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులు మాఫీ చేయడం గురించి, 2014-19 మధ్య టిడిపి హయాంలో చేసిన పెండింగ్ పనుల బిల్స్ మంజూరు గురించి, యోజకవర్గంలో అర్హులకు ఇంటిపట్టాలు, ఇండ్లు మంజూరు గురించి ఇందిరమ్మ, జగనన్న కాలనీల ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవినీతి అవకతవకల గురించి చర్చించారు. రేషన్ కార్డుల విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు, భూముల రీ సర్వే వలన వస్తున్న సమస్యలు, నడిమి వంక రక్షణ గోడ నిర్మాణం, హంద్రీ నీవా ప్రాజెక్ట్ పనులు ప్రారంభం, భూములిచ్చిన రైతులకు పరిహారం, నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ భూములలో సోలార్, ఇతర పరిశ్రమలు ఏర్పాటు గురించి, చెన్నేకొత్తపల్లి, పులేటిపల్లి, నాగసముద్రం గ్రామాల మధ్యలో 4 వేల ఎకరాల బీడు భూములలో హార్టికల్చర్ హబ్ లేక సోలార్ హబ్ ఏర్పాటు గురించి నాయకులు మాట్లాడారు. వీటితోపాటు నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి అలాగే కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ సుపరిపాలన కార్యక్రమానికి సంబంధించి ప్రతి ఒక్క నాయకుడు ప్రత్యేక చొరవ తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో బలమైన తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఉందని... పార్టీ అధిష్టానం సూచనల మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి పథకాలు రానివ్వకుండా వైసిపి నాయకులు కుట్రలు చేశారన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారన్నారు. వీటన్నింటిపై ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రులు దృష్టికి తీసుకెళ్లామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర కూడా దీనిపై పరిశీలించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పార్టీకి సానుభూతిపరులుగా ఉన్నవారికి లేదా కార్యకర్తలకు ఎక్కడ ఇబ్బంది రానివ్వమని ఆమె స్పష్టం చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలు నాయకులే ప్రధాన బలమని.. వారి ఇబ్బందులను రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు చెప్పిన అంశాల గురించి కచ్చితంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని.. ఎవరికి ఏ అన్యాయం జరగదని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు సుపరిపాలన కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని 100% పూర్తి చేయాలని ఆయన సూచించారు.

## ఎంపీడీవో జ్యోతిని సన్మానించిన బిజెపి నాయకులు



**దేవనకొండ జులై 21:-** దేవనకొండ మండల ఎంపీడీవో జ్యోతిని సోమవారం మండల బిజెపి నాయకులు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బొలెద్దుల కిరణ్, బిజెపి సీనియర్ నాయకులు జంగం వీరయ్య ఎంపీడీవో తో మాట్లాడుతూ మండలంలో గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు. వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. పల్లె దొడ్డి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మురుగునీరు చేరుకుని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రహదారిపై నిల్వ ఉన్న నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రంగస్వామి మండల బిజెపి నాయకులు పల్లె దొడ్డి రాముడు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి: తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి జులై 21:-** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.. ప్రపంచ చెస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతిలోని ఎస్వీ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ చెస్ టోర్నమెంట్ ఘనంగా జరిగింది. అన్ని వయస్సులు కలిగిన 300 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చెస్ టోర్నమెంట్ ను పరిశీలించారు. వయస్సుతో నిమిత్తం లేకుండా స్త్రీ, పురుషులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఐదేళ్ల వయస్సు కలిగిన బాలబాలికలు 70 ఏళ్ల వయస్సు కలిగిన వారితో కూడా చెస్ ఆడడం గర్వకారణం అన్నారు. విద్యార్థులు చెస్ ఆడడం వలన జ్ఞాపక శక్తి పెరిగి మంచి ఉన్నత చదువులతో రాణించవచ్చినని పేర్కొన్నారు. యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు తో మాట్లాడి త్వరలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చెస్ పై శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ డైరెక్టర్ బాలాజీ, శ్రీనివాస సూరి, అనిల్,సిసింద్రీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందించండి

● భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



**తిరుపతి జులై 21:-** వేంపల్లి లోని ఆలయాల అభివృద్ధి కి తోడ్పాటునందించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం తిరుపతి లో టీటీడీ పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ని కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేంపల్లి లో గత ఆరు సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోని టీటీడీ కల్యాణమండపాన్ని తెరిపించాలని కోరారు. అలాగే వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం లో నాయిబ్రాహ్మణులను నియమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.అలాగే గండి క్షేత్రానికి టీటీడీ నుండి రావాల్సిన బంగారు, వెండి తో పాటు లడ్డూ ప్రసాదం తయారు చేయుటకు పోర్టు నిర్మాణానికి కావాల్సిన నిధులను టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నుండి మంజూరు చేయించాలని కోరగా మంగళవారం జరిగే పాలకమండలి సమావేశం లో చర్చించి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్ర రెడ్డి,వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన నాయకులు



**తిరుపతి జులై 21:-** తిరుపతి విచ్చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని స్థానిక తాజ్ హోటల్ లో మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి జనసేన ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, తిరుపతి జనసేన టౌన్ ప్రెసిడెంట్ రాజారెడ్డిలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించిన ఇరువురు నేతలు. మధ్యాహ్నం గూడూరు నియోజకవర్గంలో నిర్వహించనున్న "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొనున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

## వేడుకగా అయ్యప్ప ఆలయంలో అష్టాదశ కలశాభిషేకం పూజలు



**రాజంపేట జులై 21:-** రాజంపేట-తిరుపతి జాతీయ రహదారిలోని మణికంఠ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో ఈరోజు అయ్యప్ప స్వామి అష్టాదశ కళసాభిషక పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 40 రోజులుగా తిరుగుతున్న అయ్యప్ప మండల పూజలు పూర్తయిన సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక హోమాలు నిర్వహించి అయ్యప్పకు,షిరిడి సాయిబాబా స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు.

## లిక్కర్ స్కామ్‌లో జగనే ప్రధాన సూత్రదారి

● మాజీ పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూల భాస్కర్



**రాజంపేట జూలై 21:-** ఏపీ లిక్కర్ స్కామ్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి మాజీ వైయస్ జగన్మోహన్ రెడ్డే ప్రధాన సూత్రధారి అని ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ కూడా చాలా సీరియస్ గా ఉందని పిసిసి మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి పూల భాస్కర్ భాస్కర్ దుయ్యపట్టారు. మిథున్ రెడ్డి అరెస్టు తర్వాత ఈరోజు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ లో మిథున్ రెడ్డి కేవలం ఓ పావు మాత్రమేనని చెప్పారు. రాజంపేట పార్లమెంటుకు మూడుసార్లు ఎంపీగా ఎన్నికై రాజంపేటను ఎలాంటి అభివృద్ధి చేయకుండా ముండ మోపించారని ముఖ్యంగా జిల్లాల విభజన సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం కాకుండా చేసి, వైసీపీ నాయకుల ఇసుక దోపిడి కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోతే ఏనాడు కూడా అన్నమయ్య ప్రాజెక్టును పున ప్రారంభించాలని కాని అన్నమయ్య ప్రాజెక్టు బాధితుల పక్షాన ఎంపీ మిథున్ రెడ్డి నిలబడినటువంటి దాఖలాలు లేవని ఆరోపించారు. ఇటువంటి ఎంపీ రాజంపేట నియోజకవర్గానికి అవసరం లేదన్నారు. రాజంపేటనుజిల్లా కేంద్రం రాకుండా ద్రోహం చేసినటువంటి వ్యక్తి మిథున్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జగన్ మోహన్ రెడ్డి మద్యం మాఫియా ఆంధ్రప్రదేశ్‌లో కోటి పేద కుటుంబాలను నాశనం చేశారని మండిపడ్డారు. ఒక ప్రత్యేకమైన ప్రణాళిక ప్రకారం చేసిన టాప్-డౌన్ ఆపరేషన్ లిక్కర్ స్కాం అన్నారు. లిక్కర్ తయారీ, పంపిణీకి, లంచాలు ఇచ్చి నకిలీ ఇన్‌వాయిస్‌లు , ఒప్పందాల ద్వారా డబ్బును లాండరింగ్ చేయడానికి హైదరాబాద్, బెంగళూరు , విశాఖపట్నంలలో షెల్ కంపెనీలను ప్రారంభించారన్నారు. రవాణా, గిడ్డంగుల ఒప్పందాలను కూడా ప్రాక్సీ సంస్థలకు ఇచ్చారన్నారు. వీటిని లాజిస్టిక్స్ ఖర్చులుగా చూపించారని విమర్శించారు. వాస్తవానికి, అవి నల్లధనాన్ని వైట్ గా మార్చుకున్న మార్గాలన్నారు. 2020-2024 మధ్య కనీసం 3,200 కోట్లు మళ్లించారని అందుకే సిట్ అధికారులు నిగ్గు తేల్చి ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేశారని తెలిపారు త్వరలో బిగ్ బాస్ ను కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని తెలిపారు

## అభయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 మందికి శిరిడి దర్శన భాగ్యం

● బాబా దయతోనే ఇదంతా సాధ్యం: రామ్మూర్తి రెడ్డి




**రేణిగుంట జులై 21:-** రేణిగుంట రైల్వే స్టేషన్ నుండి 500 మంది భక్తులతో షిరిడి దర్శనానికి బయలుదేరిన చిత్తూరు జిల్లా అభయ సాయి ట్రస్ట్ చైర్మన్ రామ్మూర్తి రెడ్డి హిందువుల ప్రతి ఒక్కరి కళ షిరిడి సాయిబాబా దర్శన భాగ్యం పొందడం. ఈ అవకాశాన్ని భక్తులందరికీ కల్పిస్తున్న ఏకైక వ్యక్తి ఎల్.బి.ఐ అభయ సాయి ట్రస్ట్ చైర్మన్ రామ్మూర్తి రెడ్డి,2004వ సంవత్సరంలో ట్రస్టును స్థాపించి తాను సంపాదించిన దాంట్లో పేదలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఒక దృఢమైన సంకల్పంతో హిందువులు అత్యంత పవిత్రంగా భాగ్యంగా దర్శించుకోవాలన్న శిరిడి సాయిబాబా యాత్ర దర్శనానికి నాందిగా ఉండాలని 100 మందితో ప్రారంభించి అంచలంచలుగా ఎదిగి నేడు 500 మంది భక్తులకు దర్శన భాగ్యం అందిస్తూ తమ మంచి వ్యక్తిత్వంతో మానవ దృక్పథంతో చాటుకుంటున్నారు, అలాగే షిరిడి యాత్రలో పాల్గొనే ప్రతి ఒక్కరికి సౌకర్యాలను మరి ముఖ్యంగా వృద్ధుల భద్రత , వైద్య సదుపాయాలు శ్రద్ధతో కల్పిస్తూ భక్తిని చాటుకుంటున్నారు, షిరిడి బాబా యాత్ర ఒక్కటే కాకుండా కట్టమంచిలోని శ్రీ అభయ సాయి బాబా ఆలయంలో ప్రతి గురువారం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం , ఈ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు ఇళ్ల కట్టడాలను కూడా నిర్వహించారు భవిష్యత్తులో సాయిబాబా దయవల్ల 20 సంవత్సరాలు నుండి సేవ చేసే భాగ్యం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని ట్రస్ట్ నిర్వాహకులు లోకేష్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు

## వర్షాల కోసం పారుపల్లిలో బొడ్రాయికి నీటిని సమర్పించి బతుకమ్మ ఆడిన ఆడపడుచులు

**యాదాద్రి జులై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో వర్షాలు సకాలంలో కురిసి రైతులకు పంటలు ఎండిపోకుండా ఉండాలని పారుపల్లి గ్రామ ఆడపడుచులు సోమవారం రోజున బొడ్రాయికి నీటిని పోసి బతుకమ్మ ఆడడం జరిగింది. పారుపల్లి గ్రామ ప్రజలు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొనీ బొడ్రాయికీ బతుకమ్మలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పత్తికొండకు చేరిన హంద్రీనీరు

## - హంద్రీ నీరు రాకతో రైతుల హర్షం



**పతికొండ జూలై 21:-** హంద్రీనీవా జలాలు ఎట్టకేలకు పత్తికొండ హంద్రీనీవా కాల్వకు చేరుకున్నాయి. ఈనెల 17వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలం, మల్యాల లో ప్రత్యేక పూజలు నిర్వహించి మిగులు జలాలను విడుదల చేశారు. ఈ నీరు సోమవారం పత్తికొండలోని పందికోన పత్తికొండ కు మధ్యాహ్నం చేరుకు న్నాయి. కాలువ నీరుపారుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సకాలంలో నీరు విడుదల చేసి రైతులకు ఇబ్బంది తొల గించారని రైతులు హర్షం వ్యక్తం చేశారు. కల్వకు నీరు వస్తున్న దృశ్యాన్ని చూసేందుకు ప్రజలు కాల్వ వెంట వేచి చూశారు.

# ఆలూరులో సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించండి: ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు జూలై 21:-** ఆలూరి నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలపై జిల్లా అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి కోరారు. సోమవారం ఆయన ఈ సందర్భంగా కర్నూలు జిల్లాలో డీఈఓ కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గం లో ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డీఈవో శ్యాముల్ పాల్ కు ఎమ్మెల్యే బుసినేని విరుపాక్షి వినతిపత్రం అందజేశారు. అలాగే రాబోయే డీఎస్సీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా రోడ్లు భవనాలు సూపిడెంటేట్ ఆఫీస్ ఇంజనీర్ మహేష్ రెడ్డి ని కలసి దానాపురం నుండి హొలగొందకు డబుల్ రోడ్డు వేయాలని వినతి పత్రం సమర్పించారు.

# అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ విరాళం



**దేవనకొండ కరివేముల జూలై 21:-** అంగన్వాడీ కేంద్రానికి బిజెపి నాయకుడు గిడ్డయ్య ఫ్యాన్ విరాళంగా అందజేశారు. సోమవారం ఆయన మండల పరిధిలోని కరివేముల గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ విరాళంగా అందించారు అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు నాయనమైన ఆహారం అందించాలని, వారి వివరాలు పక్కగా నమోదు చేసి పెట్టుకోవాలని అంగన్వాడి టీచర్లకు కోరారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ అంగడి వాడిని అంగన్వాడి కేంద్రంలోని ఫ్యాను లేక ఇబ్బందులకు గురవుతున్న విషయం గుర్తించి ఫ్యానును ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలని కోరారు. గిడ్డయ్యకు అంగన్వాడి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# జూలై 29న గరుడ పంచమి

**తిరుమల జులై 21:-** తిరుమలలో జూలై 29వ తేదీ మంగళవారంనాడు గరుడ పంచమి పర్వదినం జరుగ నుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ మలయప్ప స్వామివారు తనకు ఇష్టవాహనమైన గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ నెలలో స్వామివారు రెండో సారి గరుడ వాహనంపై దర్శనమి వ్వనున్నారు.ప్రతి ఏడాదీ తిరుమలలో గరుడ పంచమిని ఘనం గా నిర్వహిస్తారు. నూతన దంపతులు తమ వైవాహిక జీవితం ఆనందదాయకంగా ఉండేందుకు, స్త్రీలు తమకు పుట్టే సంతానం గరుడునిలాగా బలశాలిగా, మంచి వ్యక్తిత్వం గలవాడిగా ఉండేందుకు "గరుడపంచమి" పూజ చేస్తారని ప్రాశస్త్యం.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు జూలై 21:-** అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, ప్రజల సమస్యలను ఓపిక తో విని పరిష్కారాన్ని చూపించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించా రు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.అధికారులు ప్రజలతో ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు అనే అంశం పై ఐవిఆర్ఎస్ ద్వారా తీసుకున్న సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో సి.బెళగల్, గోనెగండ్ల, కోడుమూరు, నందవరం, వెల్దుర్తి , గూడూరు మండలాల తహసీల్దార్ ల కు సంబంధించి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందన్నారు. అధికారులు ప్రజలతో ఓపికతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసి, వారి నుండి సానుకూల స్పందన పొందాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 12, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, కార్మిక శాఖ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, స్కిల్ డెవలప్మెంట్ , కర్నూలు మున్సిపల్ కమిషనర్, డి ఆర్ డి ఓ పిడి, హౌసింగ్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ నగర్‌లో అమ్మవారికి బోనం సమర్పించిన నూతన వధూవరులు



**కూకట్పల్లి జూలై 21:-** బోనాల పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని వివేకానంద నగర్ డివిజన్లో ఘనంగా ఉత్సవాన్ని జరుపుకున్నారు.అందులో భాగంగా రామకృష్ణ నగర్ లో అమ్మవారికి బోనాల సమర్పించిన చల్ల ప్రవంతి, సంతోష్ యాదవ్ లను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు శివశక్తుల కోలాటాలతో డప్పు సప్పులతో అంగరంగ వైభవంగా అమ్మవారు బోనాలు సమర్పించారు.అనంతరం ఊరేగింపులో కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డీజే పాటలతో, డప్పుల వాయిద్యాల ఎంతగానో చూపరులను ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు, యువకులు ఎంతో ఉత్సాహంగా వెంట రాగా ఊరేగింపులు ఎంతో కన్నుల పండుగ నిర్వహించారు.

## మీ ఆవేదనను ప్రభుత్వం గుర్తించింది...

# సమ్మెను విరమించండి



**కడప జూలై 21:-** గౌరవ వేతనం పెంపు అనంతరం మున్సిపల్ వర్కర్లకు ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి మరియు పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి విజ్ఞప్తి గత కొన్ని రోజులుగా పలు డిమాండ్లను నెరవేర్చవలసిందిగా కోరుతూ సమ్మె లో ఉన్న మునిసిపల్ నాన్ పిహెచ్ పొరుగు సేవల సిబ్బందికి తాము ఇచ్చిన మాట ప్రకారం వారి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లామని వారి ఆవేదనను అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వం ప్రతి కేటగిరీ లోని నాన్ పిహెచ్ పొరుగు సేవల సిబ్బందిని వారి పై కేటగిరీలో ఉన్న గౌరవ వేతన స్థాయికి ఉన్నతీకరిస్తూ కేటగిరి I & II లో ఉన్న సిబ్బందికి రూ. 3,000/- చొప్పున మరియు కేటగిరి III లో ఉన్న సిబ్బందికి రూ. 3,500/- చొప్పున గౌరవ వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వు 124 జారీ చేసిన నేపథ్యంలో ప్రజలకు కలుగుతున్న తీవ్ర అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే సమ్మెను విరమించి అన్ని రకాల మున్సిపల్ నాన్ పిహెచ్ పొరుగు సేవల సిబ్బంది విధులలో చేరవలసినదిగా ప్రభుత్వ విప్ , కడప శాసనసభ్యులు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు %ం% పార్టీ కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పోలీసుల విధులకు ఆటంకం కల్గించిన ఇద్దరిపై కేసు నమోదు

● అనంతపురం త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్

**అనంతపురం జూలై 21:-** బ్లూకోల్ట్స్ సిబ్బంది విధులకు ఆటంకం కల్గించిన ఇద్దరిపై కేసు నమోదు చేశామని అనంతపురం త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో స్థానిక గుత్తి రోడ్డు సమీపంలో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే బ్లూకోల్ట్స్ విధులలో వున్న కానిస్టేబుల్ గంగరాజు మరియు హెూంగార్డ్ రామాంజినేయులు ఆ ప్రదేశానికి వెళ్లారు. బుక్కరాయసముద్రం మండలం ఎల్లినగర్ కు చెందిన షేక్ షఫీ, మరియు షేక్ టిప్పు సుల్తాన్ లు బహిరంగంగా మద్యం సేవిస్తుండటాన్ని పోలీసులు గమనించారన్నారు. చట్ట వ్యతిరేకమని ఓపెన్ డ్రింకింగ్ చేయరాదని పోలీసులు సూచించారు. పెడచెవిన పెట్టడమే కాకుండా బ్లూకోల్ట్స్ సిబ్బంది విధులకు ఆ ఇద్దరు ఆటంకం కల్గించారన్నారు. ఈక్రమంలో ... షేక్ షఫీ, మరియు షేక్ టిప్పు సుల్తాన్ లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు.

# ఘర్షణ కేసులో మరో 10 మంది అరెస్ట్



**బొమ్మనహాళ్ జూలై 21:-** వివాహేతర సంబంధ కారణంగా, ఆస్తి విధ్వంసాలకు పాల్పడిన,21 మందిని,ఈ నెల 10వ తేదీన అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే,మిగిలిన 10 మందిని, సోమవారం అరెస్ట్ చేసినట్లు, బొమ్మనహాళ్,ఎస్ఐ నబీరసూల్ తెలిపారు,స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో, వివరాలను,సబ్ ఇన్స్పెక్టర్ నబీ రసూల్,వెల్లడించారు,బొమ్మనహాళ్ మండలం,కొలగానహళ్లి గ్రామానికి, చెందిన,అనంతరాజు కొంతకాలంగా అదే మండలం మైలాపురం గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు,ఈ విషయంపై వివాదం తలెత్తి ఈనెల 7వ తేదీ రాత్రి అనంతరాజుపై దాడి చేశారు. దీంతో కోపోద్రిక్తులైన అనంతరాజు, ఆయన బంధువులు మైలాపురం గ్రామానికి చేరుకొని చింతకుంట విజయ్ కుమార్ రెడ్డి,ఇంటిలోకి చొరబడి తలుపులు,టీవీ,రెండు ద్విచక్రవా హనాలను,కారు ధ్వంసం చేయడంతో పాటు,వడి ట్రాక్టర్ల ఎండు గట్టికి నిప్పు పెట్టారు, ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు,ఆస్తి నష్టానికి కారకులైన,31 మంది వ్యక్తుల్లో,ఈనెల 10వ తేదీన 21 మంది అరెస్ట్ చేసి రిమాండ్ కు, పంపగా,మిగిలిన 10 మందిని సోమవారం అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరు పరచగా రిమాండ్ కు,తరలించినట్లు,ఎస్ఐ తెలిపారు.ఇదే కేసులో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనంతరాజును, డిశ్చార్జ్ కాగానే అరెస్ట్ చేయనున్నట్లు,ఎస్ఐ తెలిపారు,అనంతరాజుపై హత్యాయత్నంకు పాల్పడిన చింతకుంట, విజయ్ కుమార్ రెడ్డిని, 12వ తేదీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన విషయం తెలిసిందే,


# రజకుల ఆత్మీయ సమావేశం



**యాడికి, జూలై 21:-** యాడికి మండలంనిట్టూరు గ్రామంలో ఆదివారం రజకుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి సి. సావిత్రి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆమె అధ్యక్షతన గ్రామ రజకుల సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది.దోబీ ఘాట్ నిర్మాణం, శుభ్రమైన నీటి వసతి, మరుగుదొడ్లు,రజక భవనం, నిర్మాణానికి ప్రభుత్వ సహాయం కోరేలా నిర్ణయం తీసుకున్నారు.సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఎత్తిచూపి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు.మహిళలు, యువత, వృద్ధులు కూడా పాల్గొనడం విశేషం.రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు మాట్లాడుతూఇది నిట్టూరులో జరిగిన మొట్టమొదటి రజక సమావేశంగా చరిత్రలో నిలిచింది.ఘనంగా నిర్వహించిన ఈ సమావేశం గ్రామంలో మంచి ఆదరణ పొందింది.సమాజం ఐక్యతను చాటిచెప్పే వేళగా ఈ సభ నిలిచింది.రజకుల అభివృద్ధికి ఇది ఒక మంచి ఆరంభం కావచ్చని, నాయకులు అభిప్రాయపడుతూప్రభుత్వ స్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకు నడుం బిగిస్తామన్నారు.సమావేశంలో ఈశ్వరయ్య, రవి, రాముడు, సురేష్, నాగేష్, సుబ్బరాయుడు, యల్లప్ప రామక్రిష్ణ, నాగముని, రాజశేఖర్, కృష్ణ పాల్గొన్నారు.

# తిరుపతి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సొమ్మును కాజేస్తున్న దొంగ అరెస్ట్

**తిరుపతి జూలై 21:-** తిరుపతి రైల్వే స్టేషన్ లో సాధారణ ప్రయాణికుని వలె రైల్వే టికెట్ తీసుకుని తన తోటి ప్రయాణికులతో తన మీద నమ్మకం వచ్చేలా మాట్లాడుతూ నమ్మకం కలగగానే తోటి ప్రయాణికులు యొక్క మొబైల్ ను, తను బంధువులతో, మిత్రులతో మాట్లాడడానికి అని చెప్పి, తీసుకొని వారికి తెలియకుండా, వారి యొక్క ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం మరియు ఇతరత్రా డబ్బును పంపడానికి మరియు స్వీకరించడానికి ఉపయోగించే యాప్ లను వాడుతూ, వాటి నుండి ప్రయాణికుల సొత్తును కాజేసి తనకు నచ్చిన వారి బ్యాంకు ఖాతాలకు పంపించుకుంటూ ప్రయాణికులను బురిడీ కొట్టిస్తున్న దొంగను గవర్నమెంట్ రైల్వే పోలీస్ మరియు రైల్వే భద్రత దళం వారు సంయుక్తంగా కలిసి ఎంతో చాకచక్యంగా అరెస్ట్ చేశారు. పోలీసులు చేపట్టిన విచారణలో సదరు దొంగ ఒంగోలు చెందిన వేణుబాబు అని తాను గత సంవత్సరం 2024, అక్టోబర్ నెలలో తిరుపతి రైల్వే స్టేషన్ కు, ప్రయాణం కొరకు వచ్చిన ఒక ప్రయాణికుని నమ్మించి, తన వద్ద నుండి మొబైల్ ని తీసుకొని, 87 వేల రూపాయలను తనకు నచ్చిన బ్యాంకు ఖాతాలకు పంపించుకున్నాడు అని తెలియజేశాడు. విచారణ అనంతరం, దొంగ వద్ద నుండి 87 వేల రూపాయలను స్వాధీన పరచుకుని, చట్టపరంగా తనమీద తగు చర్యలు తీసుకుంటున్నారు. కావున, ప్రయాణికులు వారి ప్రయాణ సమయంలో ఎదుటివారిని నమ్మి మొబైల్స్ ను ఎదుటివారికి ఇవ్వకూడదని మరియు ఎదుటివారు ఇచ్చే తినుబండారాలు గాని ఇతర వస్తువులు గాని తీసుకొని మోసపోకూడదని ఆర్పీఎఫ్ మరియు రైల్వే పోలీస్ వారు తెలియజేశారు. సందీప్ కుమార్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ మరియు ఆశీర్వాదం ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ వారి నేతృత్వంలో ఎంతో చాకచక్యంగా దొంగను పట్టుకున్న ఎస్ఐలు ధర్మేంద్ర మరియు రామకృష్ణ వారి బృందాలను రైల్వే విభాగం వారు ప్రశంసించారు.



# విపక్షంగా విఫలం అవుతోన్న కాంగ్రెస్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. యధావిధిగానే వాయిదాలతో సమావేశాలు స్వాగతం పలికాయి. ప్రతి సమావేశంలోనూ ఇలాగే జరుగుతోంది. పార్లమెంట్ ప్రజల కోసం ఉద్దేశించిందిన్న ఇంగితం అధికార, విపక్షాలకు ఉండడం లేదు. మొక్కుబడిగా సమావేశాలకు హాజరు కావడం, బత్తా పుచ్చుకోవడం, ప్రజల నెత్తిన పన్నులు రుద్దడం అన్న తంతు కొన్నేళ్లుగా సాగుతోంది. నిజంగానే మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా అన్న ఆలోచన ఏ నాయకుడూ చేయడంలేదు. తొలిరోజే వాయిదా తీర్మానాలు ఇవ్వడం, గొడవ చేయడం వంటి చర్యలు ఈ సమావేశాల్లోనూ కనిపించాయి. దీంతో వాయిదాతో స్పీకర్ ఓం బిర్లా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. గొడవ చేస్తేనే ప్రతిపక్షం అన్న రూఢి నాటుకుపోయింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించేందుకు కొన్ని పద్దతులు ,రూల్స్ ఉన్నాయి. ఏ సమస్యనైనా చర్చించి, జవాబు రాబట్టడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదు. ఇండియా కూటమిగా జట్టు కట్టినా పార్లమెంట్ అంటే అధికార బిజెపికి భయం లేకుండా పోతోంది. ఎందు కంటే బలహీనమైన ప్రతిపక్షం, పేలవమైన తీరు కారణంఅని చెప్పవచ్చు. పార్లమెంట్ సమావేశాలు ఆగస్ట్ 21 వరకు అంటే దాదాపు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు12 నుంచి 18 వరకు సమావేశాలకు సెలవులు ఉంటాయి. ఈ సమావేశాల్లో మొత్తం 7 పెండింగ్ బిల్లులతో పాటు మరో 8 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలను పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి వాటిపై చర్చించాలని ఇండియా కూటమి పట్టుపట్టాలని కోరుకుంటోంది. తానే యుద్ధం ఆపించానని ట్రంప్ పదేపదే చెప్పడం, దేశ అంతరంగిక విషయాలలో ప్రమేయం అయిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని, ఇంతకు అమెరికా పట్ల ఎటువంటి వైఖరి ఉందనేది తెలియచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు వాడీ వేడీగా జరగ నున్నాయి. అయితే, ఆపరేషన్ సింధూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. నిజానికి ఈ సమస్యలను ఏదో ఒకరూపంలో చర్చించి, సమాధానాలు రాబట్టవచ్చు. ప్రశ్నోత్తరాల సమయంలో వాటిని కొనసాగించడం ద్వారాను సమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అలా చేయడం లేదు. కేవలం రచ్చచేయడం ద్వారా వార్తల్లోకి ఎక్కాలని చూస్తోంది. ప్రజలు ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా ఎజెండాను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ ప్రతిసారీ విఫలం అవుతోంది. పార్లెంట్ లోపలా,బయటా విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతోంది. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ వెనుకబడుతున్నారు. దీనికి కారణం స్పష్టమైన విధానాలు. నాయకత్వ లోపాలే కారణంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు అనగానే ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్న ఆలోచనలు చేయాలి. పార్లమెంటులో ఎలా చర్చిస్తే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చన్న వ్యూహం ఉండాలి. ఇలాంటి వ్యూహాలు లేకపోవడం వల్లనే కాంగ్రెస్ కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమవుతోంది. అలాగే యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. సమస్యలు ఎదురైనప్పుడు సత్తా చాటాలి. అందుకు పార్లమెంట్ మంచి వేదిక. ముందుతరం కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన విధానాలు ఏమిటి ఇప్పుడు ఆ పార్టీ యువ నాయకత్వం



అనుసరిస్తున్న విధానాలు ఏమిటి అని ప్రశ్నించుకుంటే జవాబు లభించగలదు. ప్రధానంగా ఓ 20 రోజుల పాటు జరిగే పార్లమెంటులో ఏయే అంశాలు చర్చించాలి, ఎలా చర్చించాలి అనే ప్రణాళిక ఉండాలి. కానీ అలా జరగడంలేదు. రాహుల్‌కు నాయకత్వ లక్షణాలు ఎలాగూ లేవు. కనీసం ఇతర సీనియర్ నేతలతో చర్చించి, పార్లమెంట్ వ్యూహం అనుసరించాలి. అదీ చేయడం లేదు. ఈ కారణంగా మెజారిటీ ప్రజలు క్రమంగా ఆ పార్టీకి దూరమవుతూ వచ్చారు. నెహ్రూ,ఇందిరాగాంధీ అనుసరించిన విధానాలను కూడా రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను, పోకడలను ఆకళింపు చేసుకొని అందుకు అనుగుణంగా పార్టీకి దిశానిర్దేశం చేయడంలో రాహుల్‌గాంధీ విఫలం అవుతున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణం గా వ్యూహ రచన చేస్తూ పార్లమెంటులో తన వాగ్ధాటిని వినిపిస్తున్నారు. సమస్య ఏదైనా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అలాంటప్పుడు సమస్యను ఎలా, ఎప్పుడు చర్చించాలన్న వివేచన చేసుకోవాలి. అదేపనిగా వాయిదా తీర్మానాలు ఇవ్వడం, వాటిని స్పీకర్ తిరస్కరించడం షరామామూలుగా జరిగే ప్రక్రియ. అలాకాకుండా సమస్యలను గుర్తించి, వాటిపై అధ్యయనం చేసి, నోటీసులు ఇచ్చి చర్చకు పట్టుబట్టాలి. అలా చేయడంలో కాంగ్రెస్, దానిని అనుసరిస్తున్న ఇతర పార్టీలుకూడా విఫలం అవుతున్నాయి. తక్షణ చర్చ అన్నది దేశంలో కొంపలు అంటుకుంటే తప్ప జరగదు. ఈ మాత్రం కూడా తెలియని వారు మన నేతులగా ఉండడం దేశం చేసుకున్న దౌర్భాగ్యం. పార్లమెంట్ సమయాన్ని వృథా చేయకుండా సమస్యలను చర్చించేలా చేస్తు తప్ప ప్రజలు నమ్మరు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు ఏమిటి ఎన్నికల్లో ఆయన విజయాలు అందుకోవడానికి కారణం ఏమిటి అని అధ్యయనం చేయకుండా కాలం చెల్లిన నినాదాలను అందిపుచ్చుకోవడం అవివేకం అవుతుంది. అందుకే భారతీయ జనతా పార్టీ మెజారిటీ ప్రజలకు చేరువ అవుతుండగా, కాంగ్రెస్ పార్టీ దూరమవుతోంది. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా, యువతరం మనోభావాలతో పొంతన లేకుండా రాహుల్‌గాంధీ ఆలోచనలు ఉండటం కాంగ్రెస్ పార్టీకి శాపంగా పరిణమిస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోతోంది. ప్రజల సమస్యలపై చర్చకు అవకాశం లేకుండా పోతోంది. దీనికి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పక తప్పదు.



## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

- లోక్‌సభలో నినాదాలతో తొలిరోజు వాయిదా
- రాజ్యసభలో నలుగురు కొత్త సభ్యుల ప్రమాణం

**న్యూఢిల్లీ,జూలై21:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయ్యాయి. తొలుత పహల్గాం ఉగ్రదాడి, ఎయిరిండియా విమాన ప్రమాద మృతులకు ఉభయ సభలు నివాళులర్పించాయి. రాజ్యసభలో కొత్తగా ఎంపికైన నలుగురు ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. అటు– లోక్‌సభలో విపక్షాలు నిరసనకు దిగాయి. ఆపరేషన్ సిందూర్'తో పాటు పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభలో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చించాలని పట్టుబట్టాయి. అయితే ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి, మీరు చర్చక్రమంలో వస్తే సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పీకర్ ప్రకటించారు. పోడియంలోకి రావడం, నిలబడి నినాదాలు చేయడం తగదని అన్నారు. వారి నినాదాల నడుమ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రతిపక్ష ఎంపీలు నిరసన విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పార్లమెంటు సమావేశాలు జరగడం ఇదే తొలిసారి. ఆగస్టు 21 వరకు 21 రోజుల పాటు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ సహా అనేక అంశాలపై ప్రశ్నల్ని సంధించడానికి విపక్షాలు మూకుమ్మడిగా సిద్ధమయ్యాయి. తాము లేవనెత్తే అంశాలపై ప్రధాని స్పందిం చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాయి. అయితే, పార్లమెంటు–నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా 'ఆపరేషన్ సిందూర్' సహా అన్ని అంశాలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే స్పష్టం చేశారు.



## నిజాంను నిగ్గదీసిన కవి దాశరథి

- నేడు దాశరథి కృష్ణమాచార్య జయంతి

**వరంగల్,జూలై21:** నిజాం అరాచకాలకు నిలదీసిన కవి దాశరథి కృష్ణమాచార్య. ఓ నిజాం పిశాచమా అంటూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. దాశరథి కృష్ణమాచార్య ఉమ్మడి వరంగల్ జిల్లా మానుకోట తాలూకా చిన్నగూడూరు గ్రామంలో జూలై 22, 1925న జన్మించాడు. వెంకటమ్మ, వెంకటాచార్యులు ఆయన తల్లిదండ్రులు. తల్లి నుండి మానవత్వం, తండ్రి నుండి పాండిత్యం అతనికి చిన్ననాటి నుంచే ఒంటబట్టాయి...'ఓ నిజాము పిశాచమా! కానరాడు..నిన్ను బోలిన రాజు మాకెన్నడేని..తీగలను తెంపి అగ్నిలోకి దింపినావు..నా తెలంగాణ కోటి రత్నాల వీణ..ఈ పద్యం వినని, తెలియని తెలంగాణావారుండరు. ఒక్కోసారి అన్పిస్తుంది ఇలాంటి పద్యాలే కవులు రాయకపోతే తెలంగాణ ప్రాంతీయ స్పృహ అందరిలో పుట్టేదా అని. అటువంటి



పద్యాలు, వచనాలు ఎన్నో ఈనేలన పురుడు పోసుకున్నాయి. మానులై ఎన్నో విజయాలూ అందించుటలో సహకరించాయి. అలాంటి ఉద్యమ సాహిత్యం, అభ్యుదయ సాహిత్యంలో తెలంగాణా అనగానే సాధారణంగా గుర్తొచ్చే కవి దాశరథి కృష్ణమాచార్యులు.నిజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థను, పెట్టుబడిదారి వ్యవస్థను, అన్యాయం, అధర్మం ఉన్న ప్రతి చోటా కవితాశక్తి ధీరోదాత్తుడై కనిపించినవాడు దాశరథి. ఆయనలోని కవితాధార ఎందరో పీడించేవారిని గజగజ వణికించింది. అది అగ్నిధారై ప్రవహించింది. రుద్రవీణై వినిపించింది. అమృతాభిషేకం కురిపించి కవితా పుష్పకంలో వికసించింది. అట్లాంటి తెలంగాణా వైతాళికుడు దాశరథి. దగాకోరు బడాచోరురజాకారు పోషకుడవువాళ్ల కూళ్ల అగ్గివెట్టిఇళ్లన్ని కొల్లగొట్టిపెద్దరికం చేస్తావాదిగి పొమ్మని– దిగి పొమ్మని పదేపదే అనేస్తానుదిగిపోవోరు–తెగిపోవోరు' అంటూ నిజాంను నిలదీశాడు. తర్వాత అరెస్టయి నిజామాబాద్ జైల్లో బంధించబడినాడు. అయిననూ ఎక్కడా వెనుదిరగక అనేకానేక రచనలు చేశారు. నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ జైలు గోడలపై బొగ్గుతో రాసి మన తెలంగాణ మట్టి పౌరుషాన్ని అడుగడుగునా ప్రదర్శించిన అసలైన, నిఖార్సయిన తెలంగాణా కవి దాశరథి కృష్ణమాచార్యులు.

## తెలంగాణలో టిడిపి కూటమి

రాజకీయాల్లో ఎప్పుడైనా ఏదైనా సాధ్యమేనన్న నగ్నసత్యం అందరికీ తెలిసిందే. నిన్న, మొన్నటి వరకూ కారాలు, మిరియాలు నూరి పోసుకున్న వారు తెల్లారే సరికి ఒక్కటై ప్రజలకు షాక్ ఇవ్వడం పరిపాటే. శతృపక్షాలు మిత్రపక్షాలుగా మారిపోవడం, ఘాటైన పదజాలంతో కత్తులు దూసుకున్న వారు సైతం చట్టాపట్టాలేసుకోవడం చూస్తూనే ఉన్నాం. అయ్యో అని ముక్కు మీద వేలేసుకోవడం ప్రజలవంతైతే రాజకీయాల్లో ఇది సహజమేనని నేతలు తేలిగ్గా చెప్పేస్తారు. కొన్ని పార్టీలైతే కలిసి పోటీ చేయడం, కొన్నాళ్ళకు విడిపోవడం ఎన్నికల సమయంలో మళ్లీ కలిసి పోటీ చేయడం జరుగుతూనే ఉంది. కలిసి పోటీ చేసి పెద్ద తప్పే చేశాం అని పైకి చెప్పిన వారే మళ్లీ ఎన్నికల నాటికి ఒక్కటి కావడం చూస్తూనే ఉన్నాం. అలాంటి కోవకు చెందిన పార్టీలే బిజెపి.. టిడిపి.ఎన్.టి. రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ రెండు పార్టీలూ కలవడం, విడిపోవడం జరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి అధికారంలో ఉన్నాయి. తాజాగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ రెండు కళ్ళ సిద్ధాంతం గురించి మాట్లాడుతున్నారు. తనకు రెండు కళ్ళూ సమానమేనంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. తెలంగాణలోనూ కూటమి దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయా అనే సందేహాలూ రాజకీయ పరిశీలకుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో కలిసి పోటీ



చేసినట్లు తెలంగాణలోనూ కలిసి పోటీ చేసేందుకు ఏ మేరకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్న అంశమూ చర్చనీయాంశమే. ఆంధ్రలో పని చేసిన మూడు పార్టీల యుగళ గీతం తెలంగాణలోనూ పని చేస్తుందా మూడు పార్టీలూ వేర్వేరుగా పోటీ చేస్తే అధికార కాంగ్రెస్‌ను, ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్‌ఎస్‌ను ఢీ కొట్టడం సాధ్యం కాదు.అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు ఇంకా సుమారు మూడేళ్ళ సమయం ఉంది కాబట్టి ఇప్పటి నుంచే కూటమి కోసం కసరత్తు చేయడం ఎందుకూ అనుకోవడానికి వీల్లేదు. ఎందుకంటే ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కలిసి పోటీ చేస్తేనే ఎంత బలంగా ఉన్నాం, ఎక్కడ బలహీనంగా ఉన్నాం, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ అనే అంచనాకు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కాగా, కూటమి ఏర్పాటు దిశగా అడుగులు వేసే విషయంలో బిజెపి నేతల్లో భిన్న స్వరాలు లేకపోలేదు. ఆ ఆలోచన చేయాల్సిన అవసరం లేదని, సొంతంగా పోటీ చేస్తేనే బాగుంటుందన్న అభిప్రాయం పలువురు సీనియర్లలో ఉంది. వారికి ఆ అభిప్రాయం ఉండడానికి కారణం ఉంది.గతంలోనూ అంటే 1999 సంవత్సరం ఎన్నికల్లో బిజెపికి దేశ వ్యాప్తంగా కార్గిల్ యుద్ధంతో ప్రభంజనంలా గాలి వీచినా దానిని బిజెపి వాడుకోలేక పోయింది. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఇదే మంచి సమయమని భావించి బిజెపి 'ఢిల్లీ పెద్ద'లతో మంతనాలు జరిపి మిత్రపక్షంగా మారి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. ఆ ఎన్నికల్లో బిజెపికి పొత్తులో భాగంగా 25 సీట్లు ఇస్తే ఆ పార్టీ 12 సీట్లలో అభ్యర్థులను గెలిపించుకున్నది. ఇప్పుడు తెలంగాణలో బలపడుతున్న సమయంలో మళ్లీ పొత్తు అనో, కూటమిగా జత కడితే బలపడకపోగా బలహీనపడతామేమోనన్న భయం ఒకవైపు, దీంతో కాంగ్రెస్ లేదా టిఆర్‌ఎస్‌కు మేలు జరుగుతుందేమోనన్న అనుమానం మరోవైపు నేతలను కలవరపరుస్తున్నది.ఆ భయానికి, కలవరానికి అర్థం ఉంది. టిడిపితో జత కడితే ఆంధ్ర నాయకత్వం ఉన్న పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడినట్లు అవతలి పార్టీలు , ముఖ్యంగా బిఆర్‌ఎస్ నేతలు 'తెలంగాణపై ఆంధ్ర పెద్దల పెత్తనం' అంటూ సెంటిమెంట్ లేవదీసే అవకాశం ఇచ్చినట్లు అవుతుంది అన్నది వారి అంతర్మథనం.



## మరో ఆసక్తికర పోరుకు
# టీమిండియా సిద్ధం

- మాంచెస్టర్ వేదికగా నేటి నుండి నాలుగో టెస్ట్
- ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్

ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 1-2తో వెనుకంజలో నిలిచిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. 11 ఏళ్ల తర్వాత మాంచెస్టర్ వేదికగా టీమిండియా టెస్ట్ మ్యాచ్ ఆడుతుంది. ఈ సిరీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించడం కీలకం. ఓడినా.. డ్రా అయినా సిరీస్ గెలిచే అవకాశాలను టీమిండియా కోల్పోతుంది. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ విజయం కోసం టీమిండియా గత 18 ఏళ్లుగా నిరీక్షిస్తోంది. 2007లో చివరిసారిగా భారత్.. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. అయితే మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో భారత్‌కు మెరుగైన రికార్డ్స్ లేవు. ఈ మైదానంలో భారత్ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. మొత్తం 9 మ్యాచ్‌లు ఆడిన భారత్ ఐదు మ్యాచ్‌లు డ్రా చేసుకొని నాలుగింటిలో ఓడింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధిస్తే 89 ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది. 1936లో మహారాజ కెప్టెన్సీలో భారత్ మాంచెస్టర్‌లో టీమిండియా తొలి మ్యాచ్ ఆడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కటి గెలవలేదు. నాలుగో టెస్ట్‌లోనూ టీమిండియా ఓటమిపాలైతే.. ఒకే వేదికగా 10 ప్లస్ మ్యాచ్‌లు ఆడి ఒక విజయం సాధించిన జట్టుగా అప్రతిష్టను మూటగట్టుకుంటుంది. ప్రస్తుతం భారత్ మాంచెస్టర్‌తో పాటు బార్బోడస్ వేదికగా తొమ్మిదేసి మ్యాచ్‌లు ఆడి ఒక్క విజయం సాధించలేదు. మరే జట్టు కూడా ఇలాంటి ఫీట్ నమోదు చేయలేదు. ఈ జాబితాలో ప్రస్తుతం ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక భారత్‌తో సమంగా ఉన్నాయి. ఆస్ట్రేలియా.. కరాచీ వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి ఐదింటిలో ఓడి 4 డ్రా చేసుకుంది. బంగ్లాదేశ్ డాకా వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో ఓడి 2 డ్రా చేసుకుంది. బార్బోడస్‌లో భారత్ 9 మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో ఓడి 2 డ్రా చేసుకుంది. మాంచెస్టర్‌లో భారత్ 9 మ్యాచ్‌లు ఆడి నాలుగింటిలో ఓడటంతో పాటు ఐదింటిలో ఓటమి తప్పించుకుంది. శ్రీలంక లండన్ వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి మూడింటిలో ఓడి 6 డ్రా చేసుకుంది.

## బీసీసీఐ ప్రెసిడెంట్ రేసులో
# ఆ ఇద్దరు



బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీకి జులై 19తో 70ఏళ్లు నిండాయి. దీంతో బోర్డు రాజ్యాంగం ప్రకారం గరిష్ట వయోపరిమితి దాటడంతో బిన్నీ తన పదవికి అనర్హుడవుతారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ లో జరిగే వార్షిక సర్వసభ్య సాధారణ సమావేశం..వరకు బిన్నీ కొనసాగుతాడా లేదా ఉపాధ్యాక్షుడు రాజీవ్ శుక్లాకు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించి ఆయన తప్పుకుంటాడా అనే విషయంపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది. అంతేకాదు జాతీయ క్రీడా బిల్లు ముసాయిదా రూపంలో మరో ట్విస్ట్ బిన్నీకి అనుకూలంగా మారే ఛాన్స్ కనిపిస్తోంది. సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో నూతన క్రీడా బిల్లును ప్రవేశపెడతారు. ఈ డ్రాఫ్ట్ ప్రకారం పాలకుల వయోపరిమితిని 70 నుంచి 75ఏళ్లకు పెంచాలని ప్రతిపాదించారు. ఒకవేళ ఈ బిల్లు ఆమోదం పొందినట్లయితే..జాతీయ క్రీడా సమాఖ్యలకు అన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది.బీసీసీఐ కూడా ఎన్ఎస్ఎఫ్ కావడంతో చట్టం ప్రకారం నడుచుకోవాల్సిందే. అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనల్లో కూడా ఎక్కడా వయోపరిమితులను విధించలేదు. ఇలా చూస్తే బోర్డు అధ్యక్షుడిగా బిన్నీ మరో 5ఏళ్లు కొనసాగే అవకాశం ఉంటుంది. ఇదే విషయంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, న్యాయనిపుణులతో బిన్నీ ఈపాటికే చర్చించినట్లు తెలుస్తోంది. మరోవైపు బోర్డులో చక్రం తిప్పగల పెద్దలు కూడా మరో 3ఏళ్లు బిన్నీనే కొనసాగించాలని భావిస్తున్నారట. కొందరు మాత్రం కొత్త బిల్లు వచ్చేంత వరకు శుక్లాకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించాలనుకుంటున్నారట.

# అఫ్రిది తన వంకర బుద్ధిని బయటపెట్టాడు

ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ రెండవ సీజన్ జూలై 18న ప్రారంభమైంది. ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ సిరీస్‌లో భారత్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జూలై 20న జరగాల్సింది. కానీ ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని దృష్టిలో ఉంచుకుని భారత ఆటగాళ్ళు ఈ మ్యాచ్ ఆడటానికి నిరాకరించారు. అంతేకాదు ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని డిసైడ్ అయ్యారు. దీంతో యాజమాన్యం భారత జట్టు ముందు తలవంచాల్సి వచ్చింది. చివరికి మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ మ్యాచ్ రద్దుకు ప్రధాన కారణాల్లో ఒకటి పాకిస్తాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది. కొంతకాలం క్రితం అఫ్రిది సోషల్ మీడియాలో భారత్ పై విషం కక్కాడు. ఈ ఛాంపియన్ జట్టులో అఫ్రిది కూడా ఉన్నారు. అయితే ఈ మ్యాచ్ రద్దైన తర్వాత మరోసారి స్పందించారు అఫ్రిది. భారత్, పాకిస్తాన్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ గురించి షాహిద్ విషం కక్కాడు. ఈ మ్యాచ్ రద్దుతో భారత జట్టులోని చాలా మంది ఆటగాళ్లు కూడా నిరాశ చెందారని, జట్టులోని ఒక ఆటగాడి




కారణంగా వారు ఈ నిర్ణయం తీసుకున్నారంటూ ఆరోపణలు చేశారు. విలేకరుల సమావేశంలో భారత జట్టు కూడా ఈ మ్యాచ్ ఆడలేకపోవడం పట్ల నిరాశ చెందిందని.. దీనికి భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కారణమంటూ అఫ్రిది వ్యాఖ్యలు చేశారు. ఈ లీగ్‌లో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో తాను పాల్గొనబోనని శిఖర్ జూలై 11న బహిరంగంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. షాహిద్ అఫ్రిది ధావన్‌ను కుళ్ళిన గుడ్డు అంటూ పిలిచాడు. అతను టీం ఇండియా ఆటగాళ్లను చెడగొట్టాడని కూడా అఫ్రిది ఆరోపించాడు. "క్రీడలు దేశాలను దగ్గర చేస్తాయి. మీరు క్రీడలలోకి రాజకీయాలను తీసుకువస్తే, మీరు ఎలా ముందుకు వెళతారు" అంటూ ప్రశ్నించారు. సంభాషణ లేకుండా ఏదీ సరైనది కాదని, విషయాలను సరిదిద్దడానికి ఇటువంటి మ్యాచ్‌లు నిర్వహిస్తాయని అన్నారు. కానీ ప్రతి అంశాన్ని పాడు చేసే విధంగా మాట్లాడకూడదు. ఇంతటితో అఫ్రిది ఊరుకోలేదు.. అగ్నికి ఆజ్యం పోస్తూ ధావన్ తన దేశానికి ఇబ్బంది కలిగించే వ్యక్తి అంటూ సంచలన ఆరోపణలు చేశాడు. భారత జట్టు ఆడాల్సిన అవసరం లేకపోతే వారు ఇక్కడికి ఎందుకు వచ్చారు. వారు ఇంట్లోనే ఉండి ఉండాలి కదా అంటూ ప్రశ్నించారు. చివరగా అఫ్రిది మాట్లాడుతూ.. దాదాపు అందరు భారత ఆటగాళ్లు మ్యాచ్ కు ముందు శిక్షణ పొందారని అన్నారు. కేవలం ఒకే ఒక్క ఆటగాడి కారణంగానే వారు మ్యాచ్ నుంచి వైదొలిగారని నేను భావిస్తున్నాను. దీనిపై భారత జట్టు కూడా చాలా కోపంగా ఉంది. వారందరూ ఇక్కడ ఆడటానికి వచ్చారు. మీరు దేశానికి మంచి రాయబారిగా ఉండాలని.. ఇబ్బందికి కారణం కాకూడదని నేను మీకు చెప్పున్నాను అంటూ చెప్పుకొచ్చాడు అఫ్రిది.

## సొంతగడ్డపై అదరగొట్టిన
# బంగ్లాదేశ్

- 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించిన బంగ్లాదేశ్




సొంతగడ్డపై బంగ్లాదేశ్ అదరగొట్టింది. ఇటీవల శ్రీలంకతో టీ20 సిరీస్ నెగ్గిన బంగ్లా తాజాగా పాకిస్థాన్‌తో సిరీస్‌ను కూడా ఘనంగా ఆరంభించింది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. దీంతో బంగ్లాదేశ్ సిరీస్‌లో లీడ్‌లోకి దుసుకెళ్లగా, పాకిస్థాన్ ఖాతాలో అత్యంత చెత్త రికార్డు చేరింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.3 ఓవర్లలో 109 పరుగులకే ఆలౌటైంది. బంగ్లా బౌలర్ల దెబ్బకు పాక్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఓపెనర్ ఫకర్ జమాన్ (44 పరుగులు) టాప్ స్కోరర్. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌లో ముగ్గురు బ్యాటర్లే రెండంకెల స్కోర్ సాధించారు. మిగతా ప్లేయర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ఈ క్రమంలోనే పాక్ చెత్త రికార్డు నమోదు చేసింది. టీ20 చరిత్రలో తొలిసారి బంగ్లాదేశ్ చేతిలో ఆలౌట్ అయ్యింది.గతంలో పాకిస్థాన్- బంగ్లాదేశ్ ఈ మ్యాచ్ కాకుండా 22సార్లు టీ20 ఫార్మాట్‌లో తలపడ్డాయి. ఇందులో అత్యధికంగా పాక్ 19సార్లు నెగ్గగా, బంగ్లాదేశ్ 3 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. కానీ గతంలో పాక్‌ను బంగ్లాదేశ్ ఎప్పుడు కూడా ఆలౌట్ చేయలేదు. పాక్ జట్టులోని పదికి పది వికెట్లు నేలకూల్చడం బంగ్లాదేశ్‌కు ఇదే తొలిసారి కావడం విశేషం.మ్యాచ్ విషయానికొస్తే, ఛేదనలో బంగ్లాకు కూడా పాక్ గట్టి షాక్ ఇచ్చింది. 7 పరుగులకే రెండు కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్‌పై ఆసక్తి పెంచింది. బౌలర్ సల్మాన్ మిర్జా తంజీద్ హసన్ తమిమ్ (1), లిట్టన్ దాస్ (1)ను పెవిలియన్ పంపి పాక్‌కు బ్రేక్ ఇచ్చాడు. కానీ, పర్వేజ్ హొసన్ (56 పరుగులు), తౌహిత్ హ్రిదయ్ (36) బంగ్లాను ఆదుకున్నారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 73 పరుగులు జోడించి మ్యాచ్‌ను తమవైపునుకు తిప్పుకున్నారు.12.3 ఓవర్ వద్ద హ్రిదయ్ ఔటైనా, జెకర్ అలీ (15)తో కలిసి పర్వేజ్ మ్యాచ్ పూర్తి చేశాడు. 110 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 15.3 ఓవర్లలోనే అందుకుంది. హాఫ్ సెంచరీతో అదరగొట్టి, నాటౌట్‌గా నిలిచిన పర్వేజ్ హొసన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తాజా విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో బంగ్లా 1-0తో లీడ్‌లోకి దూసుకెళ్లింది. ఇరుజట్లు మధ్య రెండో టీ20 మ్యాచ్ మంగళవారం (జూలై 22)ఢాకా వేదికగా జరగనుంది.

# టీమిండియాకి మరో ఫ్రంట్ లైన్ బౌలర్ అవసరం

- భారత వెటరన్ క్రికెటర్ రహానే వ్యాఖ్య



ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్టు సిరీస్ లో భారత్ ప్రస్తుతం వెనుకంజలో ఉన్న సంగతి తెలిసిందే. ఐదు మ్యాచ్ ల ఈ సిరీస్ లో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. అయితే ఈనెల 23 నుంచి మాంచెస్టర్ లో జరిగే నాలుగో టెస్టులో విజయం సాధించాలంటే టీమిండియాలో కచ్చితంగా ఒక బిగ్ మార్పు జరగాల్సిందేనని వెటరన్ భారత క్రికెటర్ అజింక్య రహానే వ్యాఖ్యానించాడు. ముఖ్యంగా బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయాలని పేర్కొన్నాడు. మూడో టెస్టులో ఎనిమిదో నెంబర్ వరకు బ్యాటింగ్ చేయగల ఆటగాళ్లను పెట్టుకుని 193 పరుగుల టార్గెట్ ను ఛేదించలేక టీమిండియా చతికిలపడింది. ముఖ్యంగా ముగ్గురు ఆల్ రౌండర్లతో ఆడటంతో అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లోనూ అంతగా సత్తా చాట లేక పోయింది. అందుచేత బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసినట్లయితే బాగుంటుందని పేర్కొన్నాడు. భారత ప్లేయింగ్ లెవన్ లో కీలక మార్పు చేయాలని రహానే సూచించాడు. ముఖ్యంగా ఫ్రంట్ లైన్ బౌలర్ ను మరొకరిని ఆడించాలని పేర్కొన్నాడు. బ్యాటింగ్ లో విఫలమవుతున్న నితీశ్ రెడ్డి స్థానంలో ఏస్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ను ఆడించాలని సూచించాడు. ఇంగ్లాండ్ లో 20 వికెట్లను త్వరగా తీయగలిగితేనే విజయం సాధించే అవకాశముందని, మూడో టెస్టులో కేవలం ముగ్గురు మాత్రమే ఫ్రంట్లైన్ బౌలర్లు జస్ ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ లతో మాత్రమే ఆడింది. నితీశ్ తోపాటు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ లను ఆడించింది. అయితే వీరు ముగ్గురు బ్యాటింగ్ ఆల్ రౌండర్లే కావడం విశేషం.భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్ కు ఆల్ రౌండర్లపై మక్కువ ఎక్కువ. అందుకే జట్టులో ముగ్గురు ఆల్ రౌండర్లు ఉన్నారని తెలుస్తోంది. అయితే ఈ ముగ్గురిలో నితీశ్ బౌలింగ్ లో ఫర్వాలేదనిపిస్తుండగా, బ్యాటింగ్ లో తేలిపోయాడు. అటు జడేజా బ్యాటింగ్ లో ఆకట్టుకుంటున్నప్పటికీ, బౌలింగ్ లో అంతగా రాణించడం లేదు. ఇక సుందర్.. మాత్రం రెండు విభాగాల్లో ఉనికి చాటుకున్నాడు. దీంతో నాలుగో టెస్టులో టీమిండియా కూర్పుపై సందిగ్ధత ఏర్పడింది. ఈ క్రమంలో పలువురు మాజీలు పలు రకాలుగా సలహాలు ఇస్తున్నారు. ముఖ్యంగా రిషభ్ పంత్ రనౌట్ విషయం ఈ విషయాన్ని నిరూపిస్తుందని పేర్కొన్నాడు. ఇక నాలుగో టెస్టులో గెలిచి, సిరీస్ నెగ్గాలని ఇంగ్లాండ్ సమరోత్సాహంతో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ లో ఇరుజట్లు తప్పనిసరిగా పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది. స్పిన్నర్ షోయబ్ బషీర్ గాయపడటంతో అతని స్తానంలో మరో ఆటగాడిని ఇంగ్లాండ్ ఆడించబోతోంది. ఇక భారత్ కూడా మరో ఎగ్స్ట్రాబౌలర్ తో ఆడే అవకాశముంది. అలాగే వరుసగా విఫలం అవుతున్న కరుణ్ నాయర్ పై కూడా వేటు పడవచ్చు.

# రిషబ్ పంత్ అంటే ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం

ఇండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య సిరీస్‌లో నాలుగో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందనేది పెద్ద ప్రశ్నగా మారింది. గత మ్యాచ్‌లో వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ వేలికి గాయం కావడంతో అతను వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్‌లో రిషబ్ పంత్ ఆటపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది. అయితే టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్ జట్టు ఈ ముగ్గురితో కాదు.. మరో భారత ఆటగాడికి భయపడుతుందని అన్నారు. స్టార్ స్పోర్ట్స్‌తో సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. "పరిస్థితి ఎలా ఉన్నా రిషబ్ పంత్ తన శైలితో ఆడతాడు. అతనికి ఆ స్వేచ్ఛ ఇవ్వాలి. ఐదో స్థానంలో రిషబ్ పంత్ ప్రస్తుతం అతిపెద్ద ఆటగాడు. ప్రస్తుతం రిషబ్ పంత్ ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం కలిగించే ఆటగాడు. మరోవైపు బ్యాటర్లు మంచి ప్రదర్శన చేయాలి. యశస్వి జైస్వాల్ తన ఫామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి. గత మ్యాచ్‌లో ఎలా ఔటయ్యాడో ఆలోచించాలి" అని సంజయ్ మంజ్రేకర్ అన్నారు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. "శుభ్‌మన్ గిల్ పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. లార్డ్స్‌లో గిల్ విఫలమైనప్పటికీ టీమిండియా బ్యాటింగ్ బాగానే ఉంది. టీమిండియా బ్యాటింగ్ పూర్తిగా శుభ్‌మన్ గిల్‌పై ఆధారపడకపోవడం మంచి విషయం." అని ఆయన అన్నారు.ఈ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి 425 పరుగులు వచ్చాయి. లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ రిషబ్ పంత్ 74 పరుగులు చేశాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ త్వరగా ఔటయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు రిషబ్ పంత్ వేలికి గాయం అయింది. రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ వికెట్ కీలకమని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా పేర్కొన్నాడు. రిషబ్ పంత్‌కు మ్యాచ్ గమనాన్ని ఎప్పుడైనా మార్చగల సామర్థ్యం ఉంది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి అద్భుతమైన సెంచరీ వచ్చింది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు రిషబ్ పంత్ పూర్తిగా ఫిట్‌గా ఉండాలని టీమిండియా, అభిమానులు కోరుకుంటున్నారు. ఈ కీలక మ్యాచ్‌లో రిషబ్ పంత్ ఆడటం చాలా అవసరం, ఎందుకంటే నాలుగో టెస్ట్ మ్యాచ్‌ను గెలిచి టీమిండియా సిరీస్‌ను 2-2తో సమం చేయాలని చూస్తోంది.

# వీరమల్లు కోసం చాలా కష్టపడ్డాం

**మూవీని ప్రమోట్చేయడంనాకు తెలియదు -ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా ఎఎం రత్నం పేరు సిఫారసు మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ వెల్లడి**

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమాటంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీక్రి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు -టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్‌ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు-. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది. క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది. రత్నం ఎంతో ముందుచూపు ఉన్న నిర్మాత. ఆయన ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అని అనుకున్నప్పుడు దీనికి కీరవాణి ప్రాణం పోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం. అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా ఈ మీటింగ్‌కు వచ్చాను. ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా రత్నం పేరును ప్రతిపాదించాను. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం అని పవన్ తెలిపారు. మన ప్రభుత్వం చిత్రపరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను. చిరంజీవి కుమారుడైనా, తమ్ముడైనా ఎవరైనా టాలెంట్ లేకపోతే నిలబడలేరు. రేపు నా కుమారుడైనా అంతే. ఇక్కడ ప్రతిభే ముఖ్యం అని పవన్ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం తెల్లవారుజామున 2 గంటలకు లేచి కష్టపడేవాడిని. జ్యోతికృష్ణ ఎంతో సత్తా ఉన్న దర్శకుడు. ఈ సినిమా ఫలితం పూర్తిగా ప్రజల చేతిలో ఉంటుంది. మిగతా వారితో పోలిస్తే నేను కొన్ని పనులు చేయలేను. సుస్వాగతం సినిమాలో బస్సు మీద ఎక్కి డ్యాన్స్ చేయమన్నారు. నేను చేయలేక చచ్చిపోయా. యాక్షన్ సీక్వెన్స్ కూడా మార్షల్ ఆర్ట్స్ చేశా కాబట్టి అవగాహన ఉంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అని వేరు చేయడం నాకు నచ్చదని పవన్ అన్నారు. ఈ సినిమాలో 20 నిమిషాల ఫైట్ సన్నివేశానికి పవన్‌కల్యాణ్ కొరియోగ్రఫీ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. పవన్‌తో నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు- నటి నిధి అగర్వాల్ అన్నారు.



## పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్‌వుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్రబృందం. అందుకు దీటు-గానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.

## పెద్ద హీరోలతో నటించడం వేస్ట్! : నిత్యామీనన్



దక్షిణాది చిత్రసీమలో ట్యాలెంటెడ్ హీరోయిన్లలో నిత్యామీనన్ ఒకరు. చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె... స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. 'అలా మొదలైంది' సినిమాతో తెలుగులోని ఎంట్రీ ఇచ్చింది. మలయాళం, తెలుగు, తమిళ్, కన్నడ చిత్రాలలో నటించిన నిత్య... బాలీవుడ్ లో సైతం మెరిసింది. 'భీమ్లా నాయక్' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో నటించలేదు.తాజాగా బడా హీరోలపై ఆమె చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. పెద్ద హీరోల సినిమాల్లో నటించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని నిత్య చెప్పింది. చిన్న హీరోల సినిమాల్లో నటిస్తేనే హీరోయిన్లకు మంచి పేరు వస్తుందని, కిక్ ఉంటుందని తెలిపింది. తన పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే ఆ చిత్రంలో నటిస్తానని చెప్పింది. అందుకే సినిమాలకు లాంగ్ బ్రేక్ తీసుకున్నానని తెలిపింది.

## ఆలియా ఇంతకుముందు ఎన్నడూ లేనంతగా!



కొత్త కుర్రాడు అహాన్ పాండే -కొత్తమ్మాయి అనీత్ పద్దా జంటగా నటించిన %-%సైయ్యారా%-% ఈ ఏడాది బెస్ట్ ఓపెనర్ గా రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించారు. ఈ అద్భుత ప్రేమకథా చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించారు. ఆషిఖి 2, ఏక్ విలన్ తర్వాత మోహిత్ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రంగా ఇది నిలిచింది. సయ్యారాపై ఇంతకుముందు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో నటించిన డెబ్యూ నటులను, మోహిత్ సూరిని ఆయన ప్రశంసించారు. ఈ సినిమా చూసిన తర్వాత అగ్ర కథానాయిక అలియా భట్ తన ఇన్‌స్టాలో ఒక నోట్ రాసింది. అహాన్ - అనీత్ నటనపై అలియా ప్రశంసల వర్షం కురిపించింది. నేను చివరిసారిగా ఇద్దరు నటులను ఇంత విస్మయంతో ఎప్పుడు చూశానో గుర్తులేదు. నా కళ్ళలో నక్షత్రాలతో.. మీ కళ్ళలోని నక్షత్రాలను చూస్తున్నాను. మీరిద్దరూ ఇంత గొప్ప వ్యక్తిత్వంతో.. ఇంత నిజాయితీతో ప్రకాశిస్తున్నారు.. నేను మిమ్మల్ని మళ్ళీ మళ్ళీ చూడగలను. నిజాయితీగా చెప్పాలంటే.. నేను మళ్లీ ఈ సినిమా చూస్తాను!" అంటూ ఆలియా వ్యాఖ్యానించింది. ఈ సినిమాను తెరకెక్కించిన మోహిత్ సూరి పైనా ఆలియా ప్రశంసలు కురిపించింది. ఎంతటి గొప్ప అనుభూతి..ఎంతటి అద్భుత సంగీతం! సినిమాలు మాత్రమే మీకు ఇలాంటి అనుభూతినిస్తాయి. సైయారా హృదయంతో, ఆత్మతో నిండి ఉంది. మీతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. అందమైన సృష్టికి అభినందనలు. ఇది కేవలం సినిమా కాదు.. అంటూ ప్రశంసల వర్షం కురిపించింది ఆలియా.

## మరో తెలుగు మూవీలో ఉపేంద్ర!



ప్రముఖ కన్నడ నటుడు ఉపేంద్ర పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న తెలుగు సినిమాలో నటించేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఆయన దర్శకత్వం వహించిన అనువాద చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఉపేంద్ర, ఆ తర్వాత నేరుగా పలు తెలుగు సినిమాల్లో నటించి ఇక్కడి ప్రేక్షకుల అభిమానాన్ని పొందుతున్నాడు. కన్యాదానం, ఒకే మాటతో మొదలై సన్నాఫ్ సత్యమూర్తి, గని వంటి చిత్రాల్లో ఉపేంద్ర నటించారు.ప్రస్తుతం రామ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఆంధ్ర కింగ్' సినిమాలో ఉపేంద్ర ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతో పాటు ఆయన మరో తెలుగు సినిమాకు కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇటీవల ఉపేంద్రను 'పేపర్ బాయ్' ఫేమ్ జయశంకర్ కలిసి కథ వినిపించారని సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో నిర్మించనున్న ఈ కథకు ఉపేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. దాదాపు వంద కోట్ల రూపాయల వ్యయంతో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656